

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

శుక్రవారం | 26 | డిసెంబర్ | 2025 | పేజీలు : 18





## ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్

అన్ని మతాల పండుగలను గౌరవించడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ

2 లో



# ఘనంగా క్రిస్మస్

ప్రార్థనలు... ప్రత్యేక గీతాలు

దివ్య సందేశం ఇచ్చిన దైవజనులు

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో క్రిస్మస్ వేడుకలను గురువారం భక్తి శ్రద్ధలతో క్రైస్తవులు మిగతా 2లో..

## వీధి కుక్కల్లో వింత వ్యాధి

చర్మం ముడుతలు.. జుట్టంతా రాలడం.. చర్మంపై పుండ్లు

కూరగాయలు, మాంసపు దుకాణాల వద్ద పచార్లు

పట్టించుకోని మున్సిపల్, వెటర్నరీ అధికారులు

7 లో



## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన జైలు కే

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




4లో..

## నిర్ణీత సమయంలో మేడారం మహా జాతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలి

జంపన్న వాగు వద్ద ఉన్న స్నాన ఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలి

జంపన్న వాగు, హెలిప్యాడ్,విఐపి, వి విఐపి రోడ్లు, పార్కింగ్ స్థలాలను పరిశీలించిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క



2 లో

## ఓవైపు భక్తులు రాక మరోవైపు అభివృద్ధి పనులు



2 లో





Udutha sandhya, Thirupathi,sakethkanna,pranavi Aavu la nagamani,parmesh,pardhasaradhi,dakshith
Sai Kiran,Rajinikanth,raju,Gajji Sandhya, Bhaskar,sathvik kanna,rishitha,Madharaveni raju , sandhya,rohith,chotu
Aavula bhaskar,Ashwini,mahira,ira



# ఘనంగా క్రిస్మస్

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్: ఉమ్మడి జిల్లాలో క్రిస్మస్ వేడుకలను క్రైస్తవులు గురువారం భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున లేచి కొత్త దుస్తులు ధరించి , చర్చిలకు వెళ్లారు. చిన్నా , పెద్ద తేడా లేకుండా ప్రార్థనలు , ప్రత్యేక గీతాలాపనలు, ప్రభువు నామస్మరణ , క్రీస్తు బైబిల్ పఠనం తో క్రైస్తవ మందిరాలు మారుమో గాయి. అన్ని చర్చిల్లో ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా కేక్ లు కట్ చేశారు. ఫాదర్స్, పాస్టర్స్ సందేశాన్ని శ్రద్ధగా విన్నారు. ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొని ఆనందోత్సాహాలతో వేడుకలను నిర్వహిం చారు. యేసు జన్మ వృత్తాంతాన్ని ప్రదర్శించే సెట్టింగులు ఆకట్టుకు న్నాయి. శాంతి....సహనం .. కరుణ ... క్షమాగుణం లాంటి క్రీస్తు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని పలువురు ప్రము ఖులు అన్నారు.

## ఓవైపు భక్తులు రాక..

## మరోవైపు అభివృద్ధి పనులు.





తాడ్వాయి డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతర ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు ఇప్పటికే పెద్ద ఎత్తున తరలివస్తు న్నారు. అయితే భక్తులకు తగ్గట్టుగా ప్రభుత్వం ఒకే వరుస క్రమంలో గద్దెలు ఉండాలని ఆలోచనతో ఈసారి వరుస క్రమంలో గద్దెలను ఏర్పాటు చేస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నారు అయినప్పటికీ భక్తుల రాక రోజురోజుకు పెరుగుతుంది. గురువారం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఆదివాసీల ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ జాతర ముందు ఉన్నప్పటికీ భక్తుల రాక ముమ్మరంగా కొనసాగుతుంది.భక్తులు అనేక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. మేడారం మహా జాతర జనవరి చివరి వారంలో జరగను న్నప్పటికీ ఇప్పటినుంచే భక్తుల పరంపర కొనసాగుతుంది. ప్రస్తుతం జాతర అమ్మవార్ల గద్దెల ఆవరణలో పునః నిర్మాణ పనులతోపాటు పరిసరాలలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఇప్పటి నుంచే భక్తులు అమ్మవార్లను దర్శించుకున్నందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తండోపతండాలుగా తరలివస్తున్నారు.అయితే గద్దెల ఆవరణలో జరుగుతున్న మాస్టర్ ప్లాన్ పనులకు అంతరాయం ఏర్పడుతుంది. దీనితోపాటు వాహనాల రాకపోకలతో దుమ్ము దూళితో ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది.అయినప్పటికీ భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవార్ల పెద్దలను దర్శించుకుని ఆదివాసి ఆచార సంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించుకుంటున్నారు. దేవతల గద్దెల ముందు ఐలాండ్ సమీపంలో రోడ్డు నిర్మాణంలో భాగంగా సిసి రోడ్డు పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.భక్తులకు రాళ్లు కుచ్చుకున్నప్పటికీ అత్యంత విశ్వాసంతో అమ్మవార్లకు మొక్కులు చెల్లించేందుకు ముందు వరుసలో వెళ్తున్నారు. ఏది ఏమైనప్పటికీ అభివృద్ధి పనులను సంబంధిత అధికారులు సకాలంలో పూర్తి చేయాలని కోరుతున్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా ములుగు డిఎస్పి రవీందర్, పసర సిఐ దయాకర్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా వాహనాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేస్తు పార్కింగ్ స్థలాలకు మళ్ళిస్తున్నారు.

# నిర్ణీత సమయంలో మేడారం మహా జాతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలి



తాడ్వాయి డిసెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య : నిర్ణీత సమయంలో మేడారం మహా జాతర అభివృద్ధి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు.గురువారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలంలోని మేడారం లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను, పార్కింగ్ స్థలాలను, బస్టాండ్ ప్రాంగణంలో జరుగుతున్న పనులను, విఐపి, వివిఐపి రోడ్లను శ్రీ రామ్ సాగర్ చెరువును , రోడ్ల విస్తరణ ను , జంపన్న వాగు దగ్గర ఉన్న స్నాన ఘట్టాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం మంత్రి సీతక్క మేడారం లోని ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ జంపన్న వాగు పరిసరాలలో జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న సందర్భంలో స్నాన ఘట్టాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా చూసుకోవాలని, కొంగలమడుగు ఏరియా నుండి జంపన్న వాగు వరకు రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు. వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా రోడ్ల విస్తరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పోలీస్



అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమ్మక్క సారలమ్మ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి, పనులలో ఇంకా వేగం పెంచాలని,లేబర్ ను అదనంగా తెప్పించి షిఫ్ట్ ల వారిగా 24 గంటలు అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను, గుత్తేదారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్.పి. సుధీర్ రామ్ నాథ్ కేకన్, ఐటిడిఏ పి ఓ చిత్ర మిశ్రా, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు గుత్తేదారులు,ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

# ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్



వరంగల్, డిసెంబర్ 25, మేజర్ న్యూస్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ని దేశాయి పేట, మండిబజార్ , లేబర్ కాలనీ, క్రిస్టియన్ కాలనీ, ఖిలా వరంగల్ చర్చిలలో గురువారం రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని కేక్ కట్ చేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమే, శాంతి , సహనానికి ప్రతీక అని అన్నారు. అన్ని మతాల పండుగలను గౌరవించడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని తెలిపారు. ప్రజలంతా ఐక్యతతో పరస్పర గౌరవంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.



# జిటిఎస్ఎస్ఎస్ చర్చిలో
# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

### పాస్టర్ ముర్రం డేవిడ్

వెంకటాపురం నూగూరు డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్ : ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని మొర్రవనిగూడెంలోని జిటిఎస్ ఎస్ ఎస్ ప్రార్ధన మందిరంలో క్రిస్టమస్ పండుగ ను ఘనంగా నిర్వహిం చారు. పర్వది నం సందర్భంగా మందిరంలో ప్రపంచంలో క్రీస్తు జననం సంతోషకరమని ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చి అనేకమందికి రక్షకుడుగా ఉన్నాడని ఇటువంటి పండుగలు జరుపుకోవడం చాలా సంతోషమని సంఘ కాపరి ముర్రం డేవిడ్





క్రిస్మస్ సందేశాన్ని అందించారు . ఏసుక్రీస్తు లోక రక్షకుడు అని యేసు క్రీస్తు ద్వారా శాంతి సమాధానం కలుగుతుందని, ప్రపంచ దేశాలలో పండుగగా నిర్వహించుకునే ఏకైక పండుగ క్రిస్టమస్ అని వారు తెలియజేశారు. ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి కేక్ కట్ చేశారు. చర్చిలకు విద్యుత్ దీపాలతో అలంకరించారు చర్చిలో ఆవరణంలో స్టార్ , క్రిస్మస్ తాత ఏర్పాటు చేశారు. విశ్వాసులకు ఆశీస్సులు అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ మొర్రం ఇసాక్, మొర్రం డేవిడ్ , విక్టోరియా, కోడేపే ఏలీయా, ఆగస్టీన్, జ్యోతి, ఎనాసు, నయొమి, సున్నం యేసు, పూజారి క్రిష్ణ విశ్వాసులు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు





# క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

### జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పోగుల సారంగపాణి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 25,మేజర్ న్యూస్(సూర్య): కరీంనగర్ లో ఈ నెల 25 నుంచి 28 వరకు జరిగే 72వ సీనియర్ మహిళల రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే జనగామ జిల్లా మహిళల కబడ్డీ జట్టుకు జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఛైర్మెన్ పోగుల సారంగపాణి క్రీడా దుస్తులు పంపిణీ చేసారు.స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లులో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో సారంగపాణి మాట్లాడుతూ క్రీడాకారులు పట్టుద లతో ఆడాలని మంచి ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయిలో రాణించి జిల్లా పేరు నిలబెట్టాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలో పోటీలలో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటకూరి గట్టయ్య, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు, కోశాధికారి ఏదునూరు ఉప్పలయ్య, గోవర్ధనగిరి సర్పంచ్ తోటకూరి సదానందం, క్రీడా అభిమానులైన గద్దె అనిల్ ( అడ్వకేట్),ఎస్ఎం సి మాజీ ఛైర్మన్ భాస్కుల సమ్మయ్య చిక్కుడు నరసింహులు, చేపూరి



ప్రభాకర్, ఎడ్ల రవి, అఫీషియల్స్ తోటకూరి మహేష్,అన్నెపు కుమార్, చింతకింది సుధాకర్, రాజు, మౌనిక, సురేందర్, సాయి చరణ్ క్రీడాభిమానులు, క్రీడా పోషకులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

మహాదేవపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలంలోని బెగుళూరు గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. బెగుళూరు గ్రామం ఎల్ అండ్ టి రోడ్డు నుండి గోదావరి హనుమాన్ దేవాలయం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రెండు కోట్ల 50 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కటకం అశోక్ గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య ఉపసర్పంచ్ సదానంద చారి ఆధ్వర్యంలో గురువారం మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ములకల పోచమల్లు మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ గ్రామ శాఖ అధ్యక్షుడు చల్లా తిరుపతి కాంగ్రెస్ నాయకుడు జయంత్ వార్డు సభ్యులు ఆకుల రాము పర్తిరెడ్డి లక్ష్మి పంతంగి శ్రీను.దోమల రాజేష్.గ్రామ పెద్ద రమణయ్య మాజీ సర్పంచ్ కొయ్యల పోచయ్య మాజీ ఉపసర్పంచ్ కారు తిరుపతి. మనుపల్లి రాజయ్య.మంద లచ్చయ్య ముత్యాల పాపయ్య మల్ల గౌడ్ దారం రమేష్. పంతంగి చంద్రం. డాక్టర్ రమేష్. గాయ సంతోష్. ఆకుల



శ్రీధర్. పోలు సతీష్.రైతులు పాల్గొన్నారు.



# ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

### రాంపురం సర్పంచ్ - రడం భరత్

### గట్టుకింది పల్లెలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయ మని సర్పంచ్ రడం భరత్ కుమార్ అన్నారు.గురువారం రాంపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని గట్టుకింది పల్లె గ్రామంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ రడం భరత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ క్రిస్మస్ పండుగ యొక్క గొప్పతనం,ప్రేమ,శాంతి,సేవ అనే విలువలను క్రైస్తవ సోదర సోదరీమణులకు వివరించారు.అలాగే గ్రామంలోని చర్చి అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లవేళలా అందిస్తానని హామీ ఇచ్చారు.సర్వమత సమానత్వం, మతసామరస్యాన్ని పాటిస్తూ ప్రతి పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవడమే తన లక్ష్యమని సర్పంచ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,చర్చి ప్రతినిధులు,క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### బుగులు వెంకన్నకు రిఫ్రిజిరేటర్ బహూకరణ



స్టేషన్ ఘనపూర్(చిల్పూర్), డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ గ్రామ వాస్తవ్యులు నారగొని లింగయ్య కుమారుడు రాజకుమార్ - విజిత, శ్రీహిత శ్రీవర్ధన్ లు 30 వేల విలువగల రిఫ్రిజిరేటర్ ను శ్రీ బుగులు వెంకటేశ్వర స్వామి వారికి బహూకరించారు.గురువారం జరిగిన ఈ కార్యక్ర మంలో ఆలయ ఛైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు, ఈవో బి.లక్ష్మీ ప్రసన్న ముఖ్య అర్చకులు బి. రవీందర్ శర్మ అర్చకులు సౌమిత్రిశ్రీరం గాచార్యులు, కృష్ణమాచార్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అటల్ బిహార్ వాజ్ పేయిని ఆదర్శంగా తీసుకోవాలి



## బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్

పరకాల, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : మాజీ ప్రధాని , భారత రత్న అటల్ బిహార్ వాజ్ పాయ్ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యు లు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ అన్నారు. గురువారం పరకాల పట్టణంలో వాజ్ పేయి 101 వ జయంతి వేడుకలు శక్తి స్థల్ వద్ద బిజేపి పరకాల పట్టణ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ వాజ్ పేయి చిత్ర పటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు.





అనంతరం డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లా డుతూ సరిహద్దులో పాక్ కవ్వింపులని కార్గిల్ రణరంగంలో తుత్తు చేసి బలమే శాంతి కి మార్గమని ఉద్బోధించినారని తెలిపారు. ఒక్క అనైతిక ఓటుతో ప్రభుత్వం కూలి పోయినా చలించని విలువలు వదలని వ్యక్తిత్వ మనణి దీపం అటల్ సార్ధక నామధేయుడన్నారు. కార్యక్రమంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజ్ పురోహిత్ జయంత్ లాల్, దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, జిల్లా నాయకులు కుక్కల విజయ్ కుమార్, బండి రవి, మార్త బిక్షపతి, మారేడుగొండ భాస్కరాచారి, మిడిదొడ్డి నరేష్, ముత్యాల దేవేం దర్, దుబాసి కృష్ణ ప్రసాద్, దంచనాదుల సత్యనారాయణ, బాసాని సోమ రాజు, సూర్యదేవర సదానందం, చందుపట్ల చిన్న జంగారెడ్డి, కానుగుల గోపినాథ్, సారంగ నరేష్, దాసరి వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భద్రయ్య, చిదిరిక అశోక్, కక్కు రాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ క్రిస్టియన్ సోదర సోదరీమణులకు, పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు

### రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



మహాదేవపూర్, డిసెంబర్ 25.మేజర్ న్యూస్ సూర్య: మంథని నియోజ కవర్గ క్రైస్తవ సోదరులకు సోదరీమణు లకు వారి కుటుంబ సభ్యులందరికీ ఈ క్రిస్మస్ పండుగ సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హృదయపూర్వకంగా క్రిస్మస్ శుభా కాంక్షలు తెలిపారు. మీ కుటుంబ సభ్యులందరూ కూడా సుఖశాంతుల తో ఉండాలని, ఆయురారోగ్యాలతో ఉండాల ని, అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని, మీకు ఎల్లప్పుడూ కూడా విజయాలు కలిగించే విధంగా ఆ యేసు క్రీస్తు మీపై ఆశీస్సులు పలకాలని ఆ దేవున్ని కోరుతూ మీకు ఎల్లప్పుడు కూడా సంతోషంగా, సుఖంగా, ఆరోగ్యంగా ఉండాలని మంత్రి శ్రీధర్ బాబు ఆకాంక్షిస్తూ మీకు మీ కుటుంబ సభ్యులకుహ్యాపీ క్రిస్మస్ మేరీ క్రిస్మస్ అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.

## చైనా మాంజా విక్రయించిన, వినియోగించిన జైలు కే

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్




హనుమకొండ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: పక్షులతో పాటు, ప్రజలకు ప్రమాదకరంగా మారిన చైనా మాంజాను ఎవరైనా విక్ర యించిన, వినియోగించిన వారి పట్ల కఠినంగా వ్యవ హరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సంక్రాతి పండుగ సమిపిస్తున్న వేళ యువత గాలి పటాలను ఎగురవేసేందుకు సిద్ధమవు తున్న తరుణంలో యువత అధికంగా చైనా మాంజా ఉపయోగించి గాలి పటాలను ఎగుర వేయడం ఆసక్తి కనబరుస్తారు. కాని యువత వినియోగించే చైనా మాంజా చాలా ప్రమాదకమని, ఈ దారాన్ని ఉపయోగించడం ద్వారా పక్షుల గొంతు, రెక్కలు తెగిపోవడం, మనుషులకు గాయాలు కావడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయించిన వినియోగించిన ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని, ఇది చట్టవిరుద్ధమని, ఈ చైనా మాంజా నియంత్రణ కై ప్రత్యేక చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే టాస్క్ ఫోర్స్ పోలీసులు హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుమార్ పల్లి ప్రాంతం లో ఆనంద్ అనే వ్యక్తి ఇంటి పై దాడి చేసి సూమారు 2లక్షల 3వేల రూపాయల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎవరైనా చైనా మాంజా విక్రయాలకు పాల్పడితే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ ప్రజలకు సూచించారు.

## అటల్ బిహార్ వాజ్ పేయిని ఆదర్శంగా తీసుకోవాలి

### ఘనంగా జయంతి వేడుకలు

చిట్యాల, డిసెంబర్ 25 మేజర్ న్యూస్: మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహార్ వాజ్ పాయ్ ని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో వాజ్ పేయ్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూల మాలు వేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్ మాట్లాడుతూ వాజ్ పాయి ప్రభుత్వంలో పోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించి దేశ సాంకేతికతను చాటి చెప్పారని ఐటి సాంకేతికత విప్లవం తెచ్చిన మహానీయుడని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి నేతలు మెచ్చిన నాయకుడని కొనియాడారు. భారత రత్న అటల్ బిహారీ వాజ్ పాయి జీవితం యువతకు మార్గదర్శకమని, దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. రాజకీయాల్లో విలువలు, నిజాయితీ, ప్రజా సేవకు ప్రతీకగా నిలిచిన మహానేత వాజ్ పేయి అని పేర్కొన్నారు. దేశ



సమగ్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన వాజ్ పాయి ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. చదువుతో పాటు దేశ భక్తి,




సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చెక్క నర్సయ్య, మండల మొగిలి, గజనాల రవీందర్, తీగల జగ్గయ్య, గుండ సురేష్, అశోక్ చారి, రాయిని శ్రీనివాస్, చింతల రాజేందర్, కత్తుల ఐలయ్య, అనుప మహేష్, కేంసారపు ప్రభాకర్, వేల్పుల లక్ష్మీ, మైదం శ్రావ్య తదితరులు పాల్గొన్నారు

# లోక రక్షణ కోసం క్రీస్తు జన్మించాడు

## పాస్టర్ రెవరెండ్ ఇమ్మడి ఆంధ్రయ

వర్ధన్నపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య : లోక రక్షణ కోసం క్రీస్తు ఇహ లోకంలో జన్మించాడని రెవరెండ్ పాస్టర్ ఇమ్మడి ఆంధ్రయ, పాస్టర్ సుమన్ అన్నారు. గురువారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎన్ ఐ సి జి ఓ చర్చ్ లో పాస్టర్ ఇమ్మడి ఆంధ్రయ ఆధ్వర్యంలో , వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ఎక్లేసియా పెంతుకోస్తు చర్చిలో పాస్టర్ సుమన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్ మిఠాయి పంపిణీ చేశారు. క్రీస్తు పుట్టిన రోజు పాటలతో చిన్నారులు ఆటపాటలతో ఆనందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచమంతా ఒకేరోజు జరుపుకునే పండుగ, ఒకే ఒక పుట్టినరోజు ఏసుక్రీస్తు పుట్టిన రోజు అన్నారు. మనుషులందరికి సమాధాన పరుచుటకు, శాంతిని నెలకొల్పుటకు ఆయన జన్మించాడని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట ఎస్సై రాజు హాజరై మాట్లాడుతూ క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి అన్నారు. క్రైస్తవ సోదరులందరికీ క్రీస్తు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియపరిచారు. ఉప సర్పంచ్ మేకల్ దేవేందర్ మాట్లాడుతూ మనుషులందరికీ శాంతిని చేకూర్చేందుకు జన్మించిన మహనీయుడు ప్రభువైన ఏసుక్రీస్తు అని అన్నారు. క్రైస్తవులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పాస్టర్ సంఘ పెద్దలతో కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

**వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో...**

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని చాల్సిడోలీ ప్రార్థన మందిరంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాసరావు ఎస్సై మెరుగు రాజులు పాల్గొని బిషప్ పాపబతిని ప్రభుదాస్ తో కలిసి క్రిస్మస్ కేకు కట్ చేసి క్రిస్మస్






శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనుషులందరూ క్రీస్తు ప్రేమ కలిగి ఉండాలని సూచించారు. ఏసుక్రీస్తు లోకమంతటికి తన ప్రేమను చాటి చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు సిలువేరు ఆనందం, కొండేటి వెంకటేశ్వర్లు, కొండేటి కుమారస్వామి, గాయాల సుమన్, కొండేటి మధు, మారముల యాకుబ్అబ్రహం ఏలియా భాస్కర్ క్రిస్టఫర్, రజిత స్వరూప, డాక్టర్ కొండేటి శ్రీనివాస్, తుమ్మల శోభన్ బాబు, మేడ సుదర్శన్, కొండేటి భాస్కర్, జలగం శోభన్, కొండేటి రాజు, తదితరులు పాల్గొన్నారు.





## సీతారామచంద్ర వైకుంఠ ఏకాదశి వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చిట్యాల, డిసెంబర్ 25 మేజర్ న్యూస్: శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం భద్రాచలం వారి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవం వాల్ పోస్టర్ ను మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ తౌటం లక్ష్మి అంతయ్య లు ఆవిష్కరించారు. గురువారం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో రామకోటి పుస్తకాలను ఏకాదశి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన వాల్ పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ తౌటం లక్ష్మి మాట్లాడుతూ సీతారాముల వారి ఆశీస్సులు గ్రామ ప్రజలందరి మీద ఉండాలని, శ్రీరాముల వారి ఆశీస్సులతో అందరూ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వెంకటేష్ గౌడ్, రామదాసు భక్తి మండలి చెల్పూర్ కమిటీ సభ్యులు క్యాతం నరేష్ కుమార్, బైరం భద్రయ్య, నాలుగో వార్డ్ మెంబర్ తౌటం నవీన్, మేడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకులు

**కళగానే వంతెన నిర్మాణ పనులు**

**కలికోట ఓడేడు వంతెన నిర్మాణం సాకారం అయ్యేనా...?**

**ప్రయాణికుల అవస్థలు పాలకులకు కనిపించడం లేదా..?**

**కనీసం మట్టి రోడ్ నిర్మాణం చేసే దిక్కు లేదా...?**

**ఎంఆర్పిఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ**

టేకుమట్ల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మానేరు వాగు పై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులు కళ గానే మిగిలిపోయాయని ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను పాలకులు విస్మరిస్తున్నారని ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు.టేకుమట్ల మండలం కలికోట ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్యలో ఉన్న అంతర్ జిల్లా ల వంతెన నిర్మాణం సహకారం అయ్యేనా..? అని ఎం ఆర్ పి ఎస్ టి ఎస్ జిల్లా అధ్యక్షులు ఎలుకటి రాజయ్య మాదిగ పాలకులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన అర్ధాంతరంగా నిలిచిపోయిన వంతెన ను పరిశీలించి మాట్లాడుతూ సుమారు 8సంవత్సరాల క్రితం అప్పటి ప్రభుత్వం 47 కోట్ల అంచనాతో ప్రారంభించిన వంతెన పనులు నేటికీ పూర్తికాక పోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. గత సంవత్సరం అట్టి టెండర్ రద్దు చేసి,మళ్ళీ నూతన టెండర్ సుమారు 60 కోట్ల రూపాయలతో చేసిన, టెండర్ దక్కించుకున్న సదరు గుత్తేదారు ఇప్పటి వరకు పనులు మొదలు పెట్టకపోవడం సరైంది కాదని,పాలకుల నిర్లక్ష్యం,కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా హనుమకొండ పరకాల, గోదావరిఖని, పెద్దపల్లి మంచిర్యాల కు వెళ్లే ప్రయాణికులు తీవ్ర



ఇబ్బందులు పడుతున్నారని, సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణం చేసి గమ్యాన్ని చేరుకోవాల్సిన పరిస్థితి దాపూరించిందని, మానేరులో ద్విచక్ర వాహనదారులు నెట్టుకుంటూ,పాదాచారులు కాలి నడకన నడుస్తూ అనేక ఇబ్బందులు పడుతున్నారని కనీసం మట్టి రోడ్డు ఏర్పాటు చేసే నాధుడు లేడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మంత్రి శ్రీధర్ బాబు, శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, కాంట్రాక్టర్ లు స్పందించి వంతెన నిర్మాణం పూర్తి చేసే విధంగా, అదేవిదంగా తాత్కాలిక మట్టి రోడ్ ఏర్పాటు చేసి ప్రయాణికులు బాధలు తీర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందుల తిరుపతి గౌడ్, మేనం రాజు, ఎండీ రజాక్, మెడిపెల్లి మురళి, కాసాని ఐలు మల్లు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్పేయికి ఘన నివాళులు



గీసుకొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గట్టి కొప్పుల రాంబాబు మాట్లాడుతూ దేశానికి సరికొత్త దశ,దిశ అందించిన మహోన్నత వ్యక్తి ప్రధాని పదవికే వన్నె తెచ్చిన నేత గొప్ప వక్త, కవి, రచయిత, మాజీ ప్రధానమంత్రి భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ రాష్ట్ర డివిజన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ గోదాసి అశ్విని కుమార్,జిల్లా సీనియర్ నాయకులు అరే కుమార్,సుంకరి రాజు, డివిజన్ ప్రధాన కార్యదర్శి సంకతల శ్రీనివాస్,డివిజన్ సీనియర్ నాయకులు బైకని వెంకటేష్,భూత్ అధ్యక్షులు పొలాబోయి నవీన్,గోదాసి లింగమూర్తి,తోగరు రాజకుమార్, డివిజన్ నాయకులు వీరేశం,విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న గ్రంథాలయ చైర్మన్

మహాదేవపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని చర్చిలో క్రిస్టమస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు పాల్గొన్నాడు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోదరీ సోదరీమణులకు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ గ్రామ సర్పంచ్ హసీనాబాను ఉపసర్పంచ్ శ్రీజ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## క్రీస్తు బోధనలు స్ఫూర్తిగా తీసుకోవాలి

### సర్పంచ్ - వీరగోని రాజ్ కుమార్

### చర్చి అభివృద్ధికి లక్ష విరాళం అందజేత

### గీసుగొండలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు మానవాళికి చూపిన శాంతి, ప్రేమ,కరుణ మార్గాలు ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని,క్రీస్తు బోధనలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని గీసుగొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ఉద్బోధించారు. గురువారం మండల కేంద్రంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ సంఘం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఏసు ప్రభు లోకానికి అందించిన ప్రేమ,కరుణ,అనురాగం,సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని అన్నారు.భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం మన జీవితాలకు దారి చూపుతాయని,ఏసుప్రభు బోధించిన త్యాగం, సోదరభావం,సేవా గుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకమని పేర్కొన్నారు.తెలుగు బాప్టిస్ట్ చర్చ్ అభివృద్ధి పనుల కోసం తనవంతు సహకారంగా లక్ష రూపాయలు అందచేస్తున్నట్లు తెలిపారు.అంతే కాకుండా ప్రభుత్వం నుండి లేదా ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లం స్వప్న బాలకిషోర్ రెడ్డి సహకారంతో వారి మిత్రబృందం తోడ్పాటుతో పది లక్షల రూపాయలకు తగ్గకుండా చర్చ్ అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలుగు బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ జాన్ వెస్లీ,గీసుకొండ ఉపసర్పంచ్ కోట ప్రమోద్,సంఘ పెద్దలు దౌడు అనిల్, దౌడు ప్రశాంత్,దౌడు నర్సయ్య, దౌడు సునీల్,దౌడు రాజు, కోల కుమారస్వామి,దౌడు బాబు,పసుల రాజేందర్,పొగాకు బిక్షపతి,మేకల యాకోబు,ఇనుముల ప్రభాకర్,దౌడు రాజేష్,మేకల అశోక్,వార్డు సభ్యులు దౌడు రాంబాబు,పసుల యుగేందర్, పాకనాటి మధు, స్థానికులు దొనికెల రాము,తుప్పరి రాంబాబు,కోట విజయ్ తదితర ప్రజాప్రతినిధులు,క్రైస్తవ సోదర సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి వనిత క్లబ్ ప్లాటినం జోన్ ఛైర్మెన్ గా గన్ను కళావతి

స్టేషన్ ఘనపూర్, డిసెంబర్25,మేజర్ న్యూస్(సూర్య):ఈ నెల 22 న నిర్వహించిన ఇంటర్నేషనల్ వాసవి క్లబ్ ఐకాన్ మీటింగు సందర్భంగా స్టేషన్ ఘనపూర్ మండల వాసవి వనిత క్లబ్ ప్లాటినం అధ్యక్షురాలు గన్ను కళావతికి బెస్ట్ అవార్డు అలాగే ఇంటర్నేషనల్ క్లబ్ వారు నిర్వహించిన బతుకమ్మ పండుగ సందర్భంగా కన్సోలేషన్ ప్రైజ్ జూలూరి అనితకు రావడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ ప్రధాన కార్యదర్శి స్వర్ణ మంజుల, కోశాధికారి గన్ను జయలలిత, తుమ్మలపల్లి అరుణలను కార్యవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ మంచాల విజయ్ కుమార్ గన్ను కళావతిని క్లబ్ జోన్ చైర్మన్ గా గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా గన్ను కళావతి మాట్లాడుతూ ఈ సంవత్సర కాలంలో తాను చేసిన కార్యక్రమాలను గుర్తించిన జిల్లా గవర్నర్ తనను జోన్ చైర్మన్ గా ప్రకటించి అదేవిధంగా గతంలో ప్రధాన కార్యదర్శిగా ఉన్న పోకల స్వర్ణ మంజులను మండలాధ్యక్షురాలుగా, కోశాధికారి గన్నుజయలలితను ప్రధాన కార్యదర్శిగా, గోలి సుకన్యను కోశాధికారిగా నియమించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ సంవత్సరం




కాలంలో తనకు సహకరించిన ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, కార్యవర్గ సభ్యులకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. అలాగే తనను జోన్ చైర్మన్ గా ప్రకటించిన జిల్లా గవర్నర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థ బలోపేతం

### ప్రజాప్రభుత్వం పరిశ్రమల కు అనుకూల విధానాలు అమలు చేస్తోంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ముఖ్య అతిథి గా హాజరై భాగిర్తిపేట లో శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ ప్రారంభం



రేగొండ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధితో ఆర్థిక వ్యవస్థ బలోపేతం సాధ్యమవుతుందని, ఇందుకు ప్రజాప్రభుత్వం అనుకూల విధానాలు అమలు చేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. గురువారం రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర రైస్ ఇండస్ట్రీస్ ను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి సరైన గిట్టుబాటు ధర లభించాలంటే ఇలాంటి పరిశ్రమలు



మరింతగా ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రైస్ మిల్లులు ఏర్పాటు కావడం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, నేరుగా లాభం చేకూరుతుందని తెలిపారు. ఈ రైస్ మిల్ ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, గ్రామ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి అనుకూల విధానాలు అమలు చేస్తోందని, ఈ అవకాశాన్ని వినియోగించుకొని స్థానిక పెట్టుబడిదారులు పరిశ్రమల



స్థాపనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, పిఏసీఎస్ ఛైర్మన్ విజ్జన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షుడు పెరుమాండ్ల తిరుపతి గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సయ్య, జిల్లా నాయకులు గడ్డం వెంకటస్వామి, ఎండీ సాభీర్ అలీ, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు మాటూరి తిరుపతి గౌడ్, పెండెల ఉపేందర్, దొగ్గెల రవి, పసుల సంపత్, ఎండి అల్లావుద్దీన్, బాలాజీ రాజు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, పలువురు నాయకులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## గౌడ సర్పంచ్ లకు సన్మానం



గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ,రాంపురం గ్రామ సర్పంచ్ లు వీరగొని రాజ్ కుమార్ గౌడ్,రడం భరత్ కుమార్ గౌడ్ లను తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.వీరితో పాటు జిల్లా నాయకులు పాలకుర్తి రాంమోహన్ గౌడ్,పాలకుర్తి శ్రీనివాసు గౌడ్, శ్రీకాంత్ గౌడ్,బంటి, రాహుల్ గౌడ్ పాల్గొన్నారు.

## దొరికిన ఫోన్ ను పోలీసు స్టేషన్ లో అప్పగించిన ఆదిమల్ల చింతల్




స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 25,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన ఆదిమల్ల చింతల్ అనే వ్యక్తి పాత ఇనుప సామాను, అట్టలుకొనుగోలు చేసే వ్యాపారం చేస్తుండేవాడు.ఈ క్రమంలో గురువారం అతడు కొనుగోలు చేసిన పాత అట్టలలో ఒక విలువగల విఓ ఫోన్దొరికింది. అతను వెంటనే ఆ ఫోన్ ను స్థానిక పోలీసు స్టేషన్ లో అప్పగించాడు. చింతల్ నిజాయితీకి పోలీసులు అభినందనలు తెలిపారు.

# వీధి కుక్కల్లో వింత వ్యాధి

### చర్మం ముడుతలు.. జుట్టంతా రాలడం.. చర్మంపై పుండ్లు

### కూరగాయలు, మాంసపు దుకాణాల వద్ద పచార్లు

### పట్టించుకోని మున్సిపల్, వెటర్నరీ అధికారులు

ములుగు, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : గ్రామ సింహాలు కనుమరుగయ్యే ప్రమాదముందా..? అవుననే చెబుతున్నారు వాటి పరిస్థితిని చూసినవాళ్లు.. గ్రామాల్లో తిరుగుతున్న ప్రతీ కుక్క ఏదో ఒక వింత వ్యాధితో బాధపడుతోంది. గుబురుగా ఉండాల్సిన జుట్టు రాలిపోయి తీవ్ర అనారోగ్యంతో దర్శనమిస్తున్నాయి. తోకలు వాలిపోయి పేలవంగా కనిపిస్తున్



ఆనయి. రోడ్లపై, కూరగాయలు, మాంసపు దుకాణాల వద్ద తిరుగుతూ మనుషులకూ ఇబ్బందులు సృష్టిస్తున్నాయి. ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయలు, చేపలు, మటన్, చికెన్ మార్కెట్ సమీప ప్రాంతాల్లో విచ్చలవిడిగా తిరుగుతున్న వీధి కుక్కలు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ఫోటోలో కనిపిస్తున్నట్లుగా, వింత వ్యాధులతో బాధపడుతున్న మూగజీవాలు మార్కెట్ ప్రాంతాల్లోనే సంచరిస్తూ, గాయాలతో, కుళ్లిన శరీర భాగాలతో దయనీయ స్థితిలో కనిపిస్తున్నాయి.

### రోగం వచ్చిన కుక్కలతో సమస్యలు..

వ్యాధితో బాధపడుతున్న కుక్కలు చూడటానికి వికారంగా దర్శనిమస్తున్నాయి. ఈ కుక్కలు చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులపై దాడి చేసే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి వ్యాధిగ్రస్త కుక్కల వల్ల సంక్రమణ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. విచ్ఛలవిడిగా తిరుగుతున్న ఇలాంటి వీధి కుక్కలపై వాలుతున్న ఈగలు, దోమలు ఆహార పదార్థాలపై పడుతున్నాయని, వాటినే చిరు వ్యాపార్థులు విక్రయిస్తున్నారని వినియోగదారుల మాట. కొంచెం కూడా పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితిపై మున్సిపాలిటీ అధికారులు, వెటర్నరీ అధికారులు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఈ పరిస్థితికి ప్రధాన కారణం కుక్కలకు కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టకపోవడమే. అలాగే మార్కెట్ ప్రాంతాల్లోని మటన్, చికెన్, చాపల వ్యాపారులు విచ్చలవిడిగా వేస్తున్న వ్యర్థాల వల్లే కుక్కల్లో రోగాలు విపరీతంగా పెరుగుతున్నాయని, మాంసాహార వ్యర్థాలు, కుళ్లిపోయిన మిగులు పదార్థాలు రోడ్డుపై పడేయడంతో కుక్కలు



వాటిని తినడం, అదే ప్రాంతాల్లో గుంపులుగా తిరగడం వల్ల పరిస్థితి మరింత విషమంగా మారిందని చెబుతున్నారు. మున్సిపల్ అధికారులు వారికి కావాల్సిన పన్నులు కడితే చాలు అన్నట్లు శుభ్రతపై కన్నే వేయడం లేదు.

### ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ల జాడెక్కడ..?

ములుగు జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారుల జాడ కనిపించడంలేదు. కేవలం హోటళ్లు, ఇతర బడా తినుబండారాల షాపులపై కన్నేసి వదిలేసే అధికారులు కూరగాయల మార్కెట్లు, మాంసం విక్రయ దుకాణాలపై కన్నేయడంలేదు. ములుగు జిల్లా ఏర్పాటై ఆరేళ్లు గడుస్తున్నా కూడా ఇంతవరకు ఎలాంటి పర్యవేక్షణా జరగలేదు. మనుషులు తినే ఆహార పదార్థాల్లో నాణ్యత ఉందా లేదా అనే పరీక్షలు చేసి నిర్వహణ సరిగా లేని వ్యాపారులపై జరిమానాలు విధించాల్సిన ఆఫీసర్లు అసలు ఇటువైపు కనిపించడంలేదు. ఇంట్లోకి కావాల్సిన ఆహార పదార్థాలతోపాటు మాంసపు, కూరగాయల మార్కెట్లలో సైతం పరిశుభ్రతపై కన్నేయాల్సిన మున్సిపాలిటీ అధికారులు కేవలం పన్నుల వసూళ్లలో పడ్డారు. అదేవిధంగా సిబ్బంది సైతం ప్రతీ వారం అంగళ్లలో వారి అవసరాలకు పనికొచ్చే పనులు మాత్రమే చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ములుగులో మాత్రం మార్కెట్ ఏరియాలో విచ్చలవిడిగా మారింది. వీధి కుక్కల స్వైర విహారం చాలా ఇబ్బందికరంగా ఉంటోంది.

### ఆఫీసర్లు చేపట్టాల్సిన చర్యలు ఇవే..

వీధి కుక్కల పరిస్థితితోపాటు మాంసం, కూరగాయల మార్కెట్ పరిసరాల్లో అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలు పలు డిమాండ్లు ముందుంచుతున్నారు. రోగాల బారినపడిన వీధికుక్కలకు వెంటనే వైద్య చికిత్స, కుటుంబ నియంత్రణ చర్యలు చేపట్టాలని, మార్కెట్ ప్రాంతాల్లో వ్యర్థాల నిర్వహణపై కఠిన నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు. మటన్, చికెన్, చేపల వ్యాపారులపై నిరంతర తనిఖీలు, జరిమానాలు విధించాలి. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని మున్సిపాలిటీ, వెటర్నరీ శాఖల సమన్వయ చర్యలు తప్పనిసరి చేయాల్సి ఉంటుంది. అయితే ఎలాంటి పర్యవేక్షణ చర్యలు లేకుండా వీధి కుక్కల విషయంలో ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే కేవలం మూగజీవాల సమస్యగా కాకుండా ప్రజారోగ్య సమస్యగా మారే ప్రమాదం ఉందని నిపుణులు, జిల్లా ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తుంది

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### నియోజకవర్గ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గండ్ర



భూపాలపల్లి, సూర్య ప్రతినిధి డిసెంబర్ 25 మేజర్ న్యూస్: క్రీస్తు సందేశం బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.గురువారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సత్యనారాయణ రావు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఏసుక్రీస్తు సందేశం ప్రేమ, క్షమ, సేవ వంటి విలువలతో కూడిన బలమైన సమాజాన్ని నిర్మిస్తుందని ఎమ్మెల్యే అన్నారు. భూపాలపల్లి క్రిస్మస్ పండుగ సందర్భంగా భూపాలపల్లి పట్టణంలోని మంజూరునగర్, సుభాష్ కాలనీ, కాకతీయకాలనీ, కాశీంపల్లి, సీఆర్ నగర్, బాంబులగడ్డ చర్చిలల్లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు,పాస్టర్ రాజ్ కుమార్,రాజవీరు,శేఖర్ డానియల్, శాంతికుమార్ లతో కలిసి కేకు కట్ చేసివేడుకలు జరిపారు,ఈ పండుగ సామరస్యాన్ని పెంపొందించి, మానవ సంబంధాలను బలోపేతం చేసి, సంఘ ఐక్యతను పెంచుతుందన్నారు.బలమైన సమాజ నిర్మాణంలో క్రీస్తు సందేశం పాత్ర, ప్రేమ శాంతి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల మధ్య బంధాలను బలోపేతం చేయడంలో సహాయపడతాయన్నారు. ఏసుక్రీస్తు ప్రేమ, క్షమ, దయ, సేవ వంటి క్రైస్తవ విలువలు సమాజానికి పునాదిగా నిలుస్తాయన్నారు.





## క్రిస్మస్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



పరకాల ,డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: పరకాల పట్టణ కేంద్రంలోని సి.ఎస్.ఐ చర్చ్లో గురువారం నిర్వహించిన క్రిస్మస్ పండుగ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ



సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి కేక్ కట్ చేసి, క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి, ప్రేమ, సోదరభావాలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## ప్రేమ, శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్

### అన్ని మతాల పండుగలను గౌరవించడం తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

### పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ



పరకాల, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : ప్రేమ ,శాంతి, సహనానికి ప్రతీక క్రిస్మస్ అని పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ అన్నారు. గురువారం పరకాల పట్టణంలో నజరేతు ప్రార్ధన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ మాజీ చైర్మన్, సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభువు ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని పేర్కొంటూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నల్లెల్ల అనిల్ కుమార్, పసుల రమేష్, బండి సదానందం గౌడ్, మార్క రఘుపతి గౌడ్, ఏకు రాజు , పాస్టర్లు సమ్మయ్య ,సిల్వన్ సదానందం ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు



## సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

హసన్ పర్తి , డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య: హన్మకొండ జిల్లా హసన్పర్తి మండల కేంద్రంలోని సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ లో క్రిస్మస్ పర్వదినం సందర్భంగా నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ అన్ని మతాలను గౌరవించుకుంటూ ముందుకు వెళుతు ప్రపంచానికి శాంతి





సందేశం అందించిన యేసుక్రీస్తు పుట్టినరోజు పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటున్న క్రైస్తవ సోదర, సోదరీమణులందరికి హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. ఆయన మానవాళికి బోధించిన ప్రేమ, కరుణ, సహనం, భూత దయ మనకు ఎప్పటికీ శిరోధార్యం. మీ అందరి ప్రేమ దేవుని కృపతో నేను ఎమ్మెల్యేగా గెలిచి రెండు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. ఏసుప్రభు ఆశీస్సులతో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో మరింత ముందుకు తీసుకు వెళుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, దైవజనులు, దైవ సేవకులు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

హనుమకొండ టౌన్, డిసెంబర్ 25 ,మేజర్ న్యూస్ సూర్య: క్రైస్తవుల పవిత్ర క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు చర్చిల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెరూసలెం బాప్టిస్ట్ మినిస్ట్రీ చర్చి, రివైవల్ క్రిస్టియన్ సెంటర్ చర్చి లలో ఎమ్మెల్యే నాయిని క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేశారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, త్యాగం, శాంతి, మానవత్వానికి ప్రతీక అని ఆయన అన్నారు. యేసుక్రీస్తు సందేశం సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. అన్ని మతాలు,





వర్గాలు కలిసిమెలసి జీవించడమే తెలంగాణ సంస్కృతి అని, అలాంటి ఐక్యతను ప్రభుత్వం మరింత బలోపేతం చేస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అటల్ జీ ఆశయ సాధనకు అంకితమవుదాం

### అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ములుక ప్రసాద్ వాజ్పేయి

### గీసుగొండ మండల కేంద్రంలో ఘనంగా అటల్ బిహారీ వాజ్ పేయి జయంతి



గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): అటల్ బిహారీ వాజ్ పేయి మంచి వక్త,మంచి పరిపాలనా దక్షుడు, విలువలు కలిగిన మహా నేత అని అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ముల్క ప్రసాద్ కొనియాడారు.భరతమాత ముద్దుబిడ్డ బిజెపి భీష్మ పితామహుడు ఆజన్మాంత బ్రహ్మాచారి,కవి కర్మయోగి,అజాత శత్రువు,భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి,జాతీయ సుపరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని అటల్ జీ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ



సందర్భంగా అటల్ బిహారీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అటల్ జీ సేవా ఫౌండేషన్ ఫౌండర్ ములుక ప్రసాద్ వాజ్ పాయ్ హాజరై పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి 78 వసంతాలు పూర్తి చేసుకున్నప్పటికీ ప్రజాస్వామ్య దేశంగా ఇంకా ఎంతో ప్రగతిని అభివృద్ధిని సాధించాలని దీనికి అటల్ జీ లాంటి మహోన్నతమైన నాయకులను ఆదర్శంగా తీసుకొని యువత రాజకీయాల్లోకి రావాలని గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముందుకు కొనసాగాలని నేటి ఎన్నికల రాజకీయ వ్యవస్థలో కులం ధనం ప్రాధాన్యత రోజురోజుకు పెరుగుతున్నప్పటికీ బిజెపి లాంటి జాతీయవాద సిద్ధాంత పరమైన పార్టీలు యువతకు అండగా ఉండి ఏకాత్మత మానవతావాదమే మార్గంగా అంత్యోదయ మే లక్ష్యంగా ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజలకు వివరించాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలో రావడానికి ప్రతి బిజెపి కాషాయ కార్యకర్తలు సైనికుల వలె పనిచేయాలని రాబోవు స్థానిక ఎన్నికల్లో గెలిపే లక్ష్యంగా ఐక్యతతో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గీసుకొండ బిజెపి స్థానిక నాయకులు కత్తి వెంకటేశ్వర్లు,కత్తి హేమలత,ముల్క సత్యనారాయణ,కందికొండ ప్రదీప్,చాపర్తి నవీన్,చాపర్తి అనిల్,కోట అనిల్, శ్రీరామోజు విక్రమ చారి,పోగాకు సదానందం గౌడ్,వటుకుల గోపి,పాకనాటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి

### పరకాల ఎమ్మెల్యే - రేవూరి ప్రకాష్ రెడ్డి

### క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): యువత క్రీడల్లో రాణించాలని, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.గురువారం గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్ల గ్రామంలో వెంకటస్వామి మోమెరియల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్





టోర్నమెంట్ ను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకుని,కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...క్రీడలు శారీరక ఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ,జట్టు భావనను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని తెలిపారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.

## భూపాలపల్లి ఎమ్మెల్యేను కలిసిన వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు

గణపురం రూరల్, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ను గురువారంఓసి 3,2 వోల్వో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. సందర్భంగా పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మాచెర్ల కనకయ్య ఉప అధ్యక్షులు బుర్ర శంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ధీడ్డీ బాలకృష్ణ గండు దేవేందర్ తొగరు అశోక్ బండారి సురేందర్ పాల్గొన్నారు.





## సర్పంచులను సన్మానించిన విలాస్ రావు, అశోక్

మహాదేవపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన బెగుళూర్, పలుగుల గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ లను మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘనంగా సన్మానించారు, బెగుళూర్ గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య, ఉపసర్పంచ్ సదానంద చారి, పలుగుల సర్పంచ్ గారే విజయలక్ష్మి శంకర్ లను సీనియర్ నాయకులు కటకం అశోక్. అంబట్ పల్లి మాజీ సర్పంచ్ ఎర్రవెల్లి విలాసరావు సన్మానించారు. ఈ కార్యక్రమం లో మండల ఉపాధ్యక్షులు ములుకల పోచమల్లు. మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ , చిప్ప జయంత్. గయా సంతోష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ మోతే సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ

తాడ్వాయి డిసెంబర్ 25మేజర్ న్యూస్ సూర్య : మేడారంలో శ్రియ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ (సాఫ్ట్వేర్ కంపెనీ) వారి ఆద్వర్యంలో దుప్పట్లు,స్వెట్టర్స్ పంపిణీ చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి ,మేడారం సర్పంచ్ పీరీల భారతి- వెంకన్న నిరుపేదలకు అందించారు. ఫౌండర్ బుర్ర వినోద్ కుమార్, ఐటి సీఎస్ఆర్ అడ్వైజర్ , బోనకుర్తి సాయి కుమార్ , రంగరి రవి కుమార్,మాట్లాడుతూ మేడారం ప్రాంతంలో చలితీవ్రత ఎక్కవ ఉన్నందున మంత్రీ వర్శియ ఇన్ఫోటెక్క్ సాఫ్ట్ వెర్ కంపని వారి సహకారంతో 200 మంది వృద్ధులకు బ్లాంకెట్ స్వెట్టర్ పంపిణీ చేస్తున్నామని అన్నారు. అనంతరం ఫౌండేషన్ వారికి, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు గడిగ అనీల్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రానా రమేష్, ఉపస ర్పంచ్ ఆలకుంట వనిత - కృష్ణ,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాషాడపు మల్లయ్య,వార్డు మెంబర్ సభ్యులు సిద్ధబోయిన జనార్దన్, అటం శైలజ , గుమ్మడి సత్యం , సిద్ధబోయినా పద్మ , నాలి సావిత్రి , సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చర్ప రవీందర్, మండల యువజన నాయకులు అట్టా



రమేష్,సిద్దాబోయిన వెంకటేష్ ,జంగా వెంకటేష్ , రవీందర్ ,గజ్జల నారాయణ , సోషల్ మీడియా మండల కో ఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్ , మేడారం సోషల్ మీడియా ఇన్చార్జి గజ్జల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజనీతి విలువల్లో ఆదర్శనీయుడు అటల్ జీ

### బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాం

### 101వ జయంతి సంస్మరణ

ములుగు, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : భారతదేశంలో రాజనీతి విలువల్లో మాజీ ప్రధాని, భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి నేతలం దరికీ ఆదర్శనీయుడని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. వాజ్ పేయి 101వ జయంతిని పురస్కరించుకొని ములుగులోని జాతీయ రహదారిపై ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ.. రాజనీతిజ్ఞుడైన అటల్ జీ గొప్ప కవి, చతురత కలిగిన వ్యక్తి అని, దేశం కోసం జీవితం దారపోసిన మహనీయుడ న్నారు. మూడు పర్యాయాలు ప్రధానిగా చేసినా ఎలాంటి ఆస్తులు కూడగటు ట్టకోకుండా ప్రభుత్వ వసతి గృహంలోనే తన జీవితాన్ని నిరాడంబరంగా ముగిం చారని తెలిపారు. కార్గిల్ యుద్ధంలో విజయం సాధించి నాయకత్వ పటిమను చాటారన్నారు. మాజీ ఎంపీ అజ్మీర సీతారాం నాయక్ మాట్లాడుతూ.. ప్రతీ రాజకీయ నాయకుడు అటల్ జీని ఆదర్శంగా తీసుకోవాలని, రాజకీయాల్లో విలువలతో మనుగడ సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లాలో నూతనంగా ఎన్నికైన ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాతో



సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, అజ్మీరా కృష్ణవేణి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణాకర్ రావు, అల్లె శోభన్, ప్రధాన కార్యదర్శులు శ్రీలమంతుల రవింద్రాచారి, జాడి వెంకట్, కోశాధికారి గంగిశెట్టి రాజ్ కుమార్, పల్ల బుచ్చయ్య, మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు, లీగల్ సెల్ కన్వీనర్ కన్నోజు సునీల్, నాయకులు కారుపోతుల యాదగిరి, కుమార్, దండిగ వెంకన్న, రవి రెడ్డి, కొత్త సుధాకర రెడ్డి, సురేశ్, తోటకూరి మధు, బోడ నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ దంపతులకు సన్మానం



గణపురం రూరల్, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలో అంబేద్కర్ ఆశయ సాధన పే బ్యాక్ ది సొసైటీ నినాదంతో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్కటుకూరి రాధిక శ్రీనివాస్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఉప సర్పంచ్ ఓరుగంటి కృష్ణ వార్డు సభ్యులు తిక్క సంపత్ దూడపాక గీత తిరుపతి అంబేద్కర్ సంఘ వ్యవస్థాపకులు దూడపాక శంకర్ కట్ల శంకరయ్య లను శాలువాతో ఘనంగా సన్మానించారు. శిథిలమైపోతున్న అంబేద్కర్ భవనాన్ని పునర్ నిర్మాణం కొసం నూతన సర్పంచ్ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్ ఇమ్మడి వెంకటేశ్వర్లు చిలువేరు దయాకర్, దూడపాక పున్నం



మూల రఘు గౌడ్ జన్నే పవన్ మచ్చిక రక్షిత్ బొడిగ శివ జన్నె రాజు నారగాని శ్రీధర్ లుపాల్గొన్నారు.

## తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక



భూపాలపల్లి టౌన్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య:తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక గురువారం జరిగింది. ముఖ్య సలహాదారులు: జనగం కర్ణాకర్ రావు, గౌరవ అధ్యక్షులు లింగంపెల్లి పాపారావు అధ్యక్షులుగా బోనాల రాజమౌళి ఉపాధ్యక్షులు ఎండి చాంద్ పాషా , పి రామ్మోహన్ రావు, ఎం రవికృష్ణారెడ్డి మహిళా ఉపాధ్యక్షులు దాస్యం వరణకుమారి ప్రధాన కార్య దర్శి వి ఉమామహేశ్వరరావు,కోశాధికారి రామలింగయ్య కార్యదర్శులు మట్కార్ రాములు, బోనాల శంకర్, కొండపాక సాంబయ్య, వంగళ ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు జంగిలి సుధాకర్ ,మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి దామెర నర్సయ్య లు ఎన్నిక కాగాపై కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## భారతీయ విజ్ఞాన సమ్మేళనంకు మహాదేవపూర్ ఉపాధ్యాయులు





మహాదేవపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 26 నుండి 29 వరకు తిరుపతిలో జరిగే భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో మహాదేవ పూర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులకు పాల్గొనను న్నారు. జాతీయ విజ్ఞాన పరంపర సమాజంలోకి తీసుకొని వెళ్లాలనే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్న భారతీయ విజ్ఞాన సమ్మేళనంకు మండలకేంద్రా నికి చెందిన బాలుర పాఠశాల సైన్స్ టీచర్ బి.ప్రభాకర్ రెడ్డి,బాలికల పాఠశాల సైన్స్ టీచర్ మడ్క మధు ఆహ్వానించబడ్డారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారి శ్రీ ఎం. రాజేందర్ అనుమతితో భారతీయ విజ్ఞాన సమ్మేళనంలో పాల్గొని బయోడైవర్సిటీ కన్సర్వేషన్(జీవ వైవిద్యం-సంరక్షణ)అనే అంశంపై ప్రభాకర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ఇవ్వనున్నారు.అదేవిధంగా మడ్క మధు ఐబ్రోకోడింగ్ ఉప యో గాలు అనే అంశంపై తణ్మయి మరియు స్నిగ్ధ అనే విద్యార్థులతో కలిసి పోస్టర్ ప్రెసెంటేషన్ చేయనున్నారు.మన జిల్లా తరుపున మహాదే వపూర్ చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఆహ్వానించబడడం గర్వించదగ్గ విషయమని మండల విద్యాధికారి ప్రకాష్ బాబు, మహాదేవపూర్ ఉభయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అనిల్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ డర్రా రమ్య



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా, వెంకటాపురం మండల పరిధిలోని విఆర్కే పురం గ్రామ పంచాయతీ లోని ఓ చర్చి లో గురువారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో నూతన సర్పంచ్ డర్రా రమ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా క్రైస్తవ సోదరి సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సంఘ దంపతులకు శాలువా తో సత్కారించారు.యేసు ప్రభువు ప్రేమ, క్షమ, సేవ, వ్యక్తి గత నైతికతను పెంచి, మానవత్వ విలువలను ప్రోత్సహి స్తాయని, తద్వారా శాంతిని నెలకొల్పడం జ్ఞీబవీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాపెల్లికోట,బెగ్లూర్ లో క్రిస్మస్ వేడుకలు



మహాదేవపూర్ డిసెంబర్ 25.మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండలం లోని రాపెల్లికోట, బెగులూరు గ్రామాలలో యేసు ప్రార్ధనా మందిరాలలో పాస్టర్స్ జోసఫ్, ప్రకాష్, సురేష్, ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రిస్మస్ సందేశం అందించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరూ, ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్ధనలు చేసి అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో రాపెల్లి కోట, బెగుళూర్ గ్రామాల సంఘ పెద్దలు, స్థానిక ప్రేయర్ టీం సభ్యులుపాల్గొన్నారు.



# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ నాయకులు



మహాదేవపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: మహాదేవపూర్ మండల కేంద్రంలోని బెతస్థ ప్రార్థన మందిరంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత మాట్లాడుతూ, ప్రభు ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ, క్షమ, సేవా భావం ప్రతి మతానికీ పునాది అనిఆమె అన్నారు. మతాలకతీతంగా ఐక్యతను కాపాడుకుంటూ ముందుకు సాగాలని ఆమె సందేశం ఇచ్చారు. శాంతి, సౌభ్రాతృత్వం, సుఖసంతోషాలతో ప్రతి కుటుంబం వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ కేదారి గీత క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకురాలు కేదారి గీత, మాజీ ఉపసర్పంచ్ సల్మాన్ అలీం ఖాన్ సయ్యద్ సాజిద్, కూర తోట రాకేష్, సునీత, జుబైర్, ఖదీర్, కడారి రమేష్ క్రైస్తవ మత పెద్దలు లింగాల రామయ్య మరియు పాస్టర్ తదితరులు పాల్గొన్నారు.





## మల్లంపల్లిలో వాజ్ పే యి గారిజయంతి వేడుకలు

జెడి మల్లంపల్లి డిసెంబర్ 25( మేజర్ సూర్య న్యూస్): మల్లంపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఉదయం జరిగిన శ్రీ అటల్ బిహారి వాజ్ పేయిగారి 101వ జయంతి సందర్భంగా జెడి మల్లంపల్లి మండలంలో బిజెపి మండల కన్వీనర్ శ్రీ బైకాని మహేందర్ గారి ఆధ్వర్యంలో వాజ్ పేయిగారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా బైక్ అని మహేందర్ గారు మాట్లాడుతూ వాజ్ పేయిగారు దేశ ప్రగతి సుపరిపాలన మరియు ప్రజల కోసం ప్రజాహిత కార్యక్రమాలు విశిష్ట సేవలను ఆయన నాయకత్వం దేశభక్తి దూర దృష్టి ప్రతి తరానికి పూర్తిదాయకమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు దండిగా వెంకటేశ్వర్లు బిజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తి హరీష్ గౌడ్ ములుగు మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు బండి బాబు పోతరాజు రమేష్ గొట్టిముక్కుల నరేష్ శర్మ వెండిగా రాజు నంగునూరు కార్తీక్ మరియు బిజెపి కార్యకర్తలు వాజ్ పేయిగారికి ఘన నివాళులు అర్పించారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



మహాదేవపూర్. డిసెంబర్ 25. మేజర్ న్యూస్ సూర్య: బెగుళూర్ గ్రామంలోని చర్చి లోక్రిస్టియన్స్ సోదరులతో కలిసి గ్రామ కాంగ్రెస్ నాయకులు క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి సంబురాలు చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కటకం అశోక్ ,గ్రామ సర్పంచ్ ఆకుల రాజయ్య , ఉప సర్పంచ్ చల్లూరి సదానంద చారీ. మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముల్కల పోచమల్లు, మండల్ అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్ప జయంత్, గాయ సంతోష్, మరియు చర్చి పాస్టర్ గడ్డం ప్రకాష్ ఆకుల మాధవ్ కోయల పోచయ్య సమ్మయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## హిందువులపై జరుగుతున్న దృశ్చర్యలను తిప్పి కొట్టాలి



వెంకటాపురం నూగూరు డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో,విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్లో, హిందూల పై జరుగుతున్నదాడులకు, నిరసనగా, వేప చెట్టు సెంటర్ నుండి జగదాంబ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి, అనంతరం అంబేద్కర్ సెంటర్లో బంగ్లాదేశ్, జీహాది, దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు, అనంతరం విశ్వహిందూ పరిషత్ సభ్యులు మాట్లాడుతూ, హిందువులంతా ఏకమై అన్యాయాన్ని ఎదుర్కోవాలని అన్ని వర్గాల ప్రజలు హిందువులపై జరుగుతున్న దృశ్చర్యలను తిప్పి కొట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సంయోచక్ ప్రవీణ్, యాలం సాయి,మద్దుకూరు సుబ్బారావు, రంజిత్, సునీల్, కూసం బోస్, రాజశేఖర్, మోదాల సంతోష్, తాలూరి లక్ష్మణరావు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## మచ్చాపూర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



గీసుగొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)మచ్చాపూర్ గ్రామం లోని స్థానిక చర్చి లో పాస్టర్ డేవిడ్ బ్రైనాల్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.జిల్లా కాంగ్రెస్ నాయకులు,గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏసుప్రభు లోకానికి అందించిన ప్రేమ, కరుణ, అనురాగం, సేవా భావం ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలోకి రావాలని పిలుపునిచ్చారు. భయానికి బదులు భక్తి, నిరాశకు బదులు విశ్వాసం మన జీవితాలకు దారి చూపుతాయని తెలిపారు.ఏసుప్రభు బోధించిన త్యాగం,సోదరభావం ,సేవా గుణాలు సమాజ ఐక్యతకు మార్గదర్శకమని పేర్కొన్నారు. సంఘ కాపరి బొల్లి భాస్కర్ ఇటీవల వార్డు సభ్యులుగా గెలుపొంధగా ఆయనను సన్మానించారు.సంఘం సభ్యుల అభ్యర్థన మేరకు సంఘా అభివృద్ధికి కొండా దంపతులతో సహకారంతో చర్చి నిర్మాణానికి నిధులు మంజూరు చేపిస్తామన్నారు.అనంతరం గ్రామములో ఇటీవలి రాజ్ కుమార్ నేతృత్వంలో స్థానిక ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులను,గెలుపొందిన సభ్యులను శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్,సొసైటీ మాజీ చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్,ఉప సర్పంచ్ కోట ప్రమోద్, వేల్పుల మమత,గటికే నాగరాజు,మర్రి కుమార స్వామి ,నమైండ్ల రవి,బొల్లి ప్రభాకర్,భాస్కర్, రాజేష్,పుష్ప,వసుదేవుడు, రాజు,విజయ ,సునీత, కవిత, స్వప్న,రాజు,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన రజక సహకార సంఘం నాయకులు



గణపురం రూరల్, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య: గణపురం రజక సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం భూపాలపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రజకుల ఇలవేల్పు మడేలయ్య దేవాలయం ,రజక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు తదితర అంశాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు.

## జాతరలో అభివృద్ధి పనులకు రూ.50 వేల విరాళం



గీసుకొండ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య)గీసుగొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జాతర జనవరి 1నుండి ప్రారంభం కానుంది.ఈ సందర్భంగా ఆలయ ముఖ ద్వారముకు వరంగల్ కాశీబుగ్గకు చెందిన సముద్రాల లక్ష్మణాచార్యులు శ్రీదేవి దంపతులు రూ.50వేల116 ఆలయ చైర్మన్ ఏనుగుల సాంబారెడ్డికి అందచేశారు .దాతలు ఎవరైనా గుట్టపై అభివృద్ధి కోసం విరాళాలు అందచేయాలని కోరారు.కార్యక్రమంలో చాడ సంజీవ రెడ్డి,ముల్క సత్యనారాయణ పాల్గొన్నారు.

# సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయంతో ఆర్థిక వనరుల పెంపు

### స్టార్టప్ ప్రతినిధి డాక్టర్ ప్రవీణ్ కుమార్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి సుస్థిర వ్యవసాయ నమూనాలపై చర్చ



ములుగు, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య : సేంద్రీయ పద్ధతిలో వ్యవసాయ సాగుతో రైతులు ఆర్థిక లాభాలు గడించేందుకు అవసరమైన విధానాలపై ప్రణాళికలు రూపొందిస్తున్నామని వ్యవసాయ స్టార్టప్ ప్రతినిధి డాక్టర్ గాజుల ప్రవీణ్ కుమార్ తెలిపారు. వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న స్వచ్ఛ్కిసాన్ ఫారమ్స్ సంస్థ సహ వ్యవస్థాపకుడైన ఆయన ఇటీవల హైదరాబాద్ కు వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఈనెల 22న తన బృందంతో మర్యాదపూర్వంగా కలిసి సేంద్రీయ సాగు, రైతుల అభివృద్ధికి సంబంధించి సుస్థిర నమూనాలపై చర్చించినట్లు గురువారం మీడియాకు తెలిపారు. తాను ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం బుస్సాపూర్ గ్రామ వాసినని, రైతు కుటుంబానికి చెందిన తనకు వారి ఆదాయం మెరుగుపరచాలనే సంకల్పంతో కృషి చేస్తున్నానన్నారు. రైతుల ఆదాయం పెంపు కోసం మార్కెట్ అనుసంధానం, శిక్షణ కార్యక్రమాలు, వాతావరణ మార్పులకు తట్టుకునే వ్యవసాయ విధానాలపై కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నా రు. ముఖ్యంగా పాలకులు సేంద్రీయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తూ రాయితీలు కల్పించి ప్రోత్సాహాన్ని అందించాలన్నారు. వ్యవసాయ రంగంలో సమూల మార్పులు తీసుకురావాలనే ఉద్దేశ్యంతో ఒడిశాలోని శ్రీశ్రీ విశ్వవిద్యాలయంలో ప్రొఫెస్ విజయలక్ష్మి మార్గదర్శకంలో పీహెచ్డీ పూర్తిచేసినట్లు వెల్లడించారు. స్వచ్ఛ్ కిసాన్ ఫారమ్స్ ద్వారా సేంద్రీయ ఇన్పుట్లు, సహజ సాగు పద్ధతులు, మార్కెట్ లింకేజీలు, రైతు శిక్షణ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంట నేరుగా మార్కెట్కు చేరేలా చేయడం ద్వారా మెరుగైన ధరలు పొందేలా చేయడమే లక్ష్యమని చెప్పారు.



# అటల్ జీ ఆశయాలతో యువత దేశ సేవలో ముందుకు సాగాలి

### బీజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య మండల కేంద్రంలో ఘనంగా వాజ్పేయి 101వ జయంతి వేడుకలు

### పిహెచ్సీ లో పేషెంట్స్‌కు పండ్లు పంపిణీ

రేగొండ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహారీ వాజ్పేయి ఆశయాలతో యువత దేశ సేవలో ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాజ్పేయి 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాజ్పేయి ని స్మరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా





పాపయ్య మాట్లాడుతూ.. రాజకీయ విలువలకు ప్రతీకగా నిలిచిన మహానేత, భావితరాలకు సువర్ణ బాటలు వేసిన దార్శనికుడు, ఆధునిక భారత్కు గట్టి పునాదులు వేసిన మహాత్ముడు అటల్ జీ అని కొనియాడారు. జాతీయ రహదారుల అభివృద్ధి, పోఖ్రాన్ అణు పరీక్షల ద్వారా భారత శక్తిని చాటిచెప్పిన ధైర్యశాలి అని, భరతమాత సేవకై తన జీవితాన్ని అంకితం చేసిన మహాకవి, మహావక్త, అజాతశత్రువుగా పేరు గాంచిన అటల్ జీ చూపిన మార్గంలో యువత నడుస్తూ దేశ సేవలో ముందుకు సాగాలన్నారు. అటల్ జీ ప్రధానిగా ఉన్న కాలంలో గ్రామీణాభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, రహదారులు, సమాచార రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, రాజకీయాల్లో విలువలు, సమన్వయం, జాతీయ ఐక్యతకు ప్రతీకగా నిలిచారని పాపయ్య గుర్తుచేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పీహెచ్సీ లో పేషెంట్స్కు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంతాల సర్వోత్తమ్ రెడ్డి, గన్రెడ్డి లింగారెడ్డి, మెత్కుపెల్లి బుచ్చిరెడ్డి, దయ్యాల కిరణ్, గాండ్ల రమేష్, చవాటి సంతోష్, దేశ్మీ రాజు, గుర్రం రమేష్, మౌనిక రాజశేఖర్, రాజు, శివరాజ్, గోవర్ధన్ రెడ్డి, చల్ల విక్రం, అంబటి రాజ్ కుమార్, పగడాల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలకు కారణం మను ధర్మశాస్త్రం

- అందుకే 1927 లోనే అంబేద్కర్ చే మనుస్మృతి దహనం!
- భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు రక్షణ కవచం!
- మను వాదుల కుట్రలను తిప్పి కొట్టాలి!
- ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్!



ఆత్మకూరు డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): సమాజంలో దళితులకు,బీసీలకు,,మహిళలకు ఎలాంటి హక్కులు లేకుండా చేసి అనేక అసమానతలకు మను ధర్మ శాస్త్రం ప్రధాన కారణంగా నిలిచిందని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ అన్నారు. గురువారం ఆత్మకూరు మండల కేంద్రంలో దళిత బహుజన ఫ్రంట్ (డిబీఎఫ్), ఎమ్మార్పీఎస్ ఇతర సామాజిక,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మనుస్మృతి ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా మాదాసి సురేష్ మాట్లాడుతూ అనేక సామాజిక రుగ్మతలకు మను ధర్మశాస్త్రం కారణం అయినందునే 1927 వ సంవత్సరం డిసెంబర్ 5వ తారీఖు రోజున బాబాసాహెబ్ అంబేద్కర్ మహారాష్ట్రలోని మహ గ్రామంలో మను ధర్మ శాస్త్రాన్ని దహనం చేశాడని ఆయన తెలిపారు. భారత రాజ్యాంగమే అన్ని వర్గాలకు ఉత్తమమైనదని, అందరికీ రక్షణ కవచంగా నిలుస్తుందని స్పష్టం చేశారు. మనువాదుల కుట్రలను తిప్పి కొట్టి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిబీఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు మాదాసి ప్రభాకర్ మాదిగ, వివిధ ప్రజా సంఘాల నాయకులు మాదాసి సాంబయ్య, కొమ్ముల శేఖర్, మహిళా నాయకురాలు మాదాసి లలిత, ఆకుల శోభ,పున్నం సంధ్య,మంద రమా దేవి,జన్ను కోమల,మారెపల్లి లక్ష్మీ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

- కుమ్మరికుంట్ల సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ-అనిల్





దంతాలపల్లి, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సర్పంచ్ కారుపోతుల సాయిదుర్గ – అనిల్ మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ దైద ఉప్పలయ్య ,కార్యదర్శి సృజన,వార్డు సభ్యులు చిల్ల సంధ్య,కొంపెల్లి ఉపేంద్ర,వల్లపు యాదమ్మ, కారుపోతుల జంపయ్య,రాచకొండ మధు, కోడి వెంకన్న,సిఏలు చిల్ల నిరంజన్, వీరగాని మల్లేష్,మద్దిరాల రమేష్,మహిళలు పాల్గొన్నారు.

## ఈ నెల 27న జిల్లా కేంద్రానికి కేటీఆర్ రాక

- గెలుపొందిన సర్పంచులకు ఆత్మీయ అభినందన సన్మాన సభ
- విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత నాయక్



మహబూబాబాద్ డిసెంబర్ 25మేజర్ న్యూస్ (సూర్య): ఈనెల 27న జిల్లా కేంద్రానికి బిఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రావడం జరుగుతుందని బిఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోతు కవిత నాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీంద్రరావు అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎంపీ మాలోతు కవిత నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27న పార్టీ వర్కింగ్ కేటీఆర్ ప్రతిపక్షంలో ఉన్నప్పటికి గొప్ప పోరటపటిమతో డి అంటే డి అని గెలుపొందిన బిఆర్ ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచులను స్వయంగా కలిసి అభినందించి వారికి భరోసా కల్పించాలని ఉద్దేశంతో వస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ బాధ్యులు మరియు ప్రతినిధులు అందరూ సంయుక్తంగా చర్చించుకుని ఈనెల 27న ఉదయం 10 గంటలకు పిఎస్ ఆర్ కన్వెన్షన్ లో ఆత్మీయ అభినందన సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇదే ప్రత్యేక ఆహ్వానంగా భావించి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో మాజీ మంత్రి డియస్ రెడ్యా నాయక్,మాజీ మార్కెట్ చైర్మన్ పరకాల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ జెర్రిపోతుల వెంకన్న గౌడ్,బిఆర్ ఎస్ నాయకులు యాళ్ళ మురళిధర్ రెడ్డి,ముత్యం వెంకన్న గౌడ్,భరత్ కుమార్ రెడ్డి,తేళ్ళ శ్రీనివాస్,మార్నేని రఘు, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు జననం మానవాళికి శుభదినం

జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్





మహబూబాబాద్ డిసెంబర్ 25మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు జననం యావత్ మానవాళి అంతటికీ శుభదినమని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ అన్నారు.గురువారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో తన చిన్ననాటి స్నేహితుడు, హోంగార్డు జన్ను జంపయ్య ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకలకు హాజరై జంపయ్య కుటుంబ సభ్యులు, స్నేహితులు,తోటి ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిన ఏసుప్రభు దయ, ప్రేమ, శాంతి సేవ గుణలను నేర్పించారని అన్నారు. ప్రతి ఒక్కరు ఏసు మార్గాన్ని అనుసరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జంపయ్య కుటుంబ సభ్యులు , హోంగార్డులు దైవ కుమారులు పాల్గొన్నారు.

## ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుద్దాం

- 30 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ
- పాస్టర్ డేవిడ్





దంతాలపల్లి డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): ఏసుక్రీస్తు చూపిన బాటలో నడుస్తూ త్యాగ నిరతితో సమాజానికి మేలు చేయాలని పాస్టర్ డేవిడ్ రాజ్ అన్నారు.గురువారం దంతాలపల్లి మండల కేంద్రంలోని జేసిఎం చర్చిలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి 30 క్రిస్టియన్ కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేసి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీస్తు పుట్టినరోజు త్యాగానికి మారుపేరని మానవాళి పాపాలను కడిగి వేయాలనే ఉద్దేశంతో ఆయన రక్తం చిందించారని,త్యాగం చేసి మానవాళికి మేలు చేశారని అన్నారు. బైబిల్ విశ్వశాంతినే ప్రబోధిస్తుందని,శాంతియుత సహజీవనమే క్రిస్మస్ పండుగ మనకందించే సందేశమని తెలిపారు.జీసస్ ప్రవచించిన ప్రేమ,దయ, సేవా గుణాలతో సమాజం శాంతి సౌఖ్యాలతో వెల్లివిరియాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రతాపరెడ్డి,లక్ష్మణ్, మత్తయ్య, మహేష్, వెంకన్న, యాదగిరి, లక్ష్మి,దీపమ్మ, స్వాతి,సంతోష,స్వప్న,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిమానంతో రెండుసార్లు సర్పంచ్‌గా గెలిచారు

- నమ్మకం విశ్వాసం పొందిన వ్యక్తులకు మాత్రమే సర్పంచ్‌గా రెండవసారి ప్రజలు ఎన్నుకొంటారు
- ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి
- గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజల ఆమోదం పొందిన నాయకులను అణచివేసే చర్యలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారు
- ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి హాజరైన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



ఆత్మకూరు డిసెంబర్ 25, మేజర్ న్యూస్ (సూర్య): గురువారం ఆత్మకూరు గ్రామ సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మరియు వార్డు సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారికి ఎమ్మెల్యే శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ప్రజలకు బాధ్యతాయుతమైన పాలన అందిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాయి అని అన్నారు. ఎన్నికల్లో ఆత్మకూరులో డబ్బులకు ప్రాధాన్యత ఇవ్వకుండా మంచి వ్యక్తికి ప్రాధాన్యత ఇచ్చినారు. ఎన్నికల్లో డబ్బులే ప్రాధాన్యత అని తగ్గిన రోజే ప్రజాస్వామ్యంలో అర్థం ఉంటుందని అన్నారు. నమ్మకం విశ్వాసం పొందిన వ్యక్తులకు మాత్రమే సర్పంచ్ గా రెండవసారి ప్రజలు ఎన్నుకొంటారని రాజుకు గ్రామ ప్రజలపై సంపూర్ణమైన విశ్వాసం ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు ప్రజల ఆమోదం పొందిన నాయకులను అణచివేసే చర్యలు చేస్తూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడ్డారని, తాను రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఆత్మకూరు గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తానని, గ్రామంలోని సమస్యలను ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ఆత్మకూరు గ్రామాన్ని మోడల్ సోలార్ విలేజ్ గా కృషి చేస్తానని, అలాగే ప్రాంతానికి ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ మంజూరైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ములుగూరి బిక్షపతి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచ్ కంచ రవికుమార్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు బరుపట్ల కిరీటి ,పరికి రాల వాసు, వివిధ గ్రామాల సర్పంచులు కొత్తగట్టు అప్పారావు నాగయ్యపల్లి గుండాల క్రాంతి మలకాపేట బుస పద్మ మరియు బుస శివ కుమార్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి ప్రసాద్, లక్కర్స్ కుమారస్వామి రాజు, మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, తాళ్ల కిరణ్, ఆత్మకూరు వచ్చే పరిశ్రమ శాఖ చైర్మన్ గుండె బోయిన బిక్షపతి, కాంగ్రెస్ శ్రేణులు గుండెబోయిన శ్యాం ఇష్తాకర్, నవీర్, బషీర్, సయ్యద్ పాష, మహిళా సోదరీమణులు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు





## క్రిస్మస్ పండుగ శాంతి మార్గాన్ని చూపుతుంది

- మందకోమరమ్మనగర్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
- ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ



మహబూబాబాద్ డిసెంబర్ 25మేజర్ న్యూస్ (సూర్య): క్రిస్మస్ పండుగ ప్రజలకు శాంతి మార్గాన్ని చూపుతుందని ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు గుగ్గిళ్ళ పీరయ్య మాదిగ అన్నారు. గురువారం ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని స్థానిక మందకోమరమ్మనగర్ కాలనీ లో పాస్టర్ రెవ అబ్రహం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు కేక్ కట్, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాలనీ వ్యవస్థాపకులు గుగ్గిళ్ళ పిరయ్య మాదిగ పాస్టర్ రెవ అబ్రహం మౌనిక దంపతులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్ క్రీస్తు బోధనలు సమాజంలో ప్రేమ, శాంతి, ఐక్యత భావాలను పెంపొందిస్తాయని, ఇలాంటి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. మనుషుల మధ్య స్నేహభావాన్ని మరింత బలపరుస్తాయని ప్రతి ఒక్కరు ఏసుప్రభు మార్గాన్ని అనుసరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి నాయకురాలు ఎండి రజీయా, విహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు ఎండి పాషా, సతీష్, సైదమ్మ, వాసం స్వరూప, శేషమ్మ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరల పంపిణీ

- సర్పంచ్ విజయ రాణి, ఉప సర్పంచ్ బద్రు.







నర్సిహుల పేట డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్. ఇందిరమ్మ చీరల పంపిణీ సర్పంచ్ పల్లెల విజయా రాణి ఉపసర్పంచ్ బానోత్ బద్రు. గురువారం మండలంలోని బొజ్జన్నపేట గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం డాక్రా గ్రూప్ సి ఏ మెరుగు స్వప్న ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ పల్లెల్ల విజయ రాణి ఉప సర్పంచ్ బానోత్ బద్రు కు ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బొజ్జన్నపేట గ్రామ అధ్యక్షురాలు ఈగ ప్రియాంక,పొదిలా రామ, సీలివేరు మంగమ్మ, పల్లెల్ల అరుణమ్మ,బేతమల్ల సౌజన్య, రావలి,శ్రీలత,పల్లెల్ల శ్రీనివాస్ రావు, నాగబెల్లి ముఖేష్,బానోత్ వసుందర్,అశోక్ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

# గుత్తా రత్న కుమారి మరణంతో

# గంధంపల్లిలో విషాదచాయాలు

**- రత్నకుమారి భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి అందజేత**

**- వెనిగళ్ళ ఇంటి పేరు... సేవలకు మారుపేరు..!**





బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 25. హైదరాబాద్ గాంధీ మెడికల్ కాలేజీలో విద్యనభ్యసించి అదే కళాశాలలో బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ సుదీర్ఘకాలం సేవలందించిన గుత్తా రత్న కుమారి 78 ఏళ్ల వయసులో అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.గుత్తా రత్న కుమారి ప్రస్తుత మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి గ్రామానికి చెందిన వారు.ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్న వెనిగళ్ళ కుటుంబాలు అంటే సేవా కార్యక్రమాలు మన కంటి ముందు దర్శనమిస్తుంటాయి.ప్రస్తుతం మరణంలో కూడా తన సేవలను ఆపని గుత్తా రత్న కుమారి స్వగ్రామం గంధంపల్లి వెనిగళ్ళ వారి ఆడపడుచు.1947 లో గంధంపల్లి లో జన్మించిన ఆమె ఇక్కడే ఎస్ ఎస్ ఎల్ సి వరకు చదువుకుని, ఈ పాఠశాలలో చదివిన మొట్టమొదటి మహిళా డాక్టర్ అయ్యారు. ఈమె తమ్ముడు డాక్టర్ వెనిగళ్ళ జగన్మోహన్ రావు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రముఖ డాక్టర్ గా పేదలకు తన సేవలను అందిస్తున్నారు.గంధంపల్లి గ్రామానికే చెందిన వీరి బంధు గణం వెనిగళ్ళ రవి కుమార్ అమెరికాలో ఉంటూనే చేతన ఫౌండేషన్ ను స్థాపించి రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. చేతన ఫౌండేషన్ లో రవి కుమార్ సోదరులు వెనిగళ్ళ అనిల్ కుమార్, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు లు ఇక్కడ ఉండి రెండు తెలుగు రాష్ట్రాల్లో చేతన ఫౌండేషన్ ద్వారా తమ సేవలకు తమవంతు సహకారం అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో వేల మంది పేద విద్యార్థులకు అన్ లైన్ చదువుల కోసం లాప్ టాప్ లను చేతన ఫౌండేషన్ ద్వారా ఉచితంగా పంపిణీ చేశారు. వెనిగళ్ళ ఆనంద్ ప్రసాద్ అనే మరొకరు తన స్వగ్రామం గంధంపల్లి లో ప్రజా కళ్యాణ మంటపాన్ని నిర్మించారు. ఇలా వెనిగళ్ళ కుటుంబీకులు అందరూ మంచి ఉన్నతమైన స్థాయిలో ఉండటం, ఉన్నతమైన వ్యక్తిత్వంతో సేవా కార్యక్రమాలను అనేకం చేస్తూ పుట్టి పెరిగిన ఊరుకి, కన్న తల్లి తండ్రుల వంశ వృక్షానికి మంచి పేరు ప్రఖ్యాతులు తెస్తూ, పలువురికి రోల్ మోడల్ గా నిలుస్తున్నారనడంలో అతిశయోక్తి లేదు. ఆమె సేవాభావం మరణంతో కూడా ఆగలేదు. తన భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకే దానం చేసి, వైద్య విద్యార్థులకు శరీర విజ్ఞాన అధ్యయనానికి తోడ్పడే మహోన్నత నిర్ణయం తీసుకున్నారు. విద్యార్థులపై అపారమైన మమకారంతో బోధన సాగించిన రత్న కుమారి, పరిశోధనల ద్వారా బయో కెమిస్ట్రీ విభాగానికి విశేష గుర్తింపు తెచ్చారు. తరగతి గదిలో కఠిన శాస్త్రాన్ని సులభంగా వివరించే విధానం ఆమె ప్రత్యేకతగా నిలిచింది. అనేక మంది వైద్యులకు మార్గదర్శకులుగా నిలిచిన ఆమె జీవితం మొత్తం వైద్య విద్య సేవకే అంకితం చేశారు.రత్న కుమారి మరణానంతరం కూడా తన శరీరాన్ని వైద్య విద్య కోసం అర్పించడం ద్వారా సమాజానికి ఆదర్శంగా నిలిచారు.ఒక విద్యార్థినిగా మొదలైన ఆమె ప్రయాణం, ప్రొఫెసర్ గా పరిపూర్ణత సాధించి, చివరికి తన భౌతిక కాయాన్ని కూడా అదే కళాశాల సేవకే అంకితం చేయడం అపూర్వం.వైద్య విద్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచే ఈ సేవాభావం, రానున్న తరాలకు ప్రేరణగా నిలవనుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గాంధీ మెడికల్ కాలేజీ విద్యార్థిని, గాంధీ మెడికల్ కాలేజీలో బయో కెమిస్ట్రీ ప్రొఫెసర్ పనిచేసిన శ్రీమతి గుత్తా రత్నకుమారి (78) గతకొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ డిసెంబర్ 15 తేదీ మధ్యాహ్నం హైదరాబాద్ బోయినపల్లిలో ఉన్న జయనగర్ లోని వారి స్వగృహములో తుది శ్వాస విడిచారు.ఆమె భర్త రాధాకృష్ణమూర్తి ఎమ్మెస్సీ ఫిజిక్స్ అమెరికాలో చేసి హైదరాబాద్ లోని బీహెచ్ఎల్ లో ఆఫీసర్ గా చేసి విశ్రాంతి జీవితం గడుపుతున్నారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు.ఒక కుమారుడు దీప్ – అమెరికా లోనూ, మరో కుమారుడు పవన్ ఆస్ట్రేలియా లోనూ స్థిరపడ్డారు.1968లో కమ్యూనిస్టు పార్టీ పెద్దల సమక్షంలో వీరి స్వగ్రామమైన గుంటూరు జిల్లా గుత్తావారిపాలెంలో వీరిద్దరి వివాహం జరిగింది.వారి తండ్రి రాఘవయ్య నుంచి ప్రగతిశీల భావాలను అందిపుచ్చుకున్న కారణంగా రత్నకుమారి భౌతిక కాయాన్ని సాంప్రదాయ పద్ధతులను పక్కనపెట్టి గాంధీ మెడికల్ కాలేజీకి ఆమె భౌతిక కాయాన్ని ఇవ్వాలన్న నిర్ణయానికి వచ్చారు. నిర్ణయంలో భాగంగానే గాంధీ మెడికల్ కాలేజీ బాధ్యులకు రత్నకుమారి భౌతిక కాయాన్ని అందించినట్లు ధ్రువపత్రాన్ని ఆమె భర్త రాధాకృష్ణమూర్తికి అందజేశారు. రత్నకుమారి భౌతిక కాయాన్ని గాంధీ మెడికల్ కాలేజీకి అందించటానికి ముందు మెడికల్ కాలేజీ సీనియర్ ప్రొఫెసర్లు ఆమె భౌతిక కాయంపై పూలదండలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, మరికొందరు ప్రొఫెసర్లు శ్రీమతి రత్నకుమారి చేసిన సేవా కార్యక్రమాల గురించి కొనియాడారు. కాలేజీలో మెడిసిన్ చదువుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో వచ్చి భౌతిక కాయంపై పూలు ఉంచి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ విధంగా గాంధీ మెడికల్ కాలేజ్ ప్రొఫెసర్లు, చదువుకుంటున్న విద్యార్థులు తమ కాలేజీలో చదువుకొని, తమ కాలేజీలోనే ప్రొఫెసర్ గా పని చేసిన శ్రీమతి రత్న కుమారికి ఘనంగా నివాళు బర్పించటం మరిచిపోలేని గొప్ప దృశ్యంగా ఉందని ఈ కార్యక్రమానికి హాజరైన వారందరూ. భావించారు. అలాగే చనిపోయిన వారి భౌతిక కాయాలను సాంప్రదాయాల పేరుతో కాల్చి వేయటాలు కాకుండా మెడికల్ కాలేజ్ విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా డొనేట్ చేసే ఆలోచనలను ప్రోత్సహించేలా రాధా కృష్ణమూర్తి తీసుకున్న నిర్ణయం ఉందని సన్నిహిత మిత్రులు, పెద్దలు కొనియాడారు.



## యేసుక్రీస్తు బోధనలు సమాజానికి మేలు చేసే మార్గదర్శక సూత్రాలు

**- నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడు కుసుంబ రఘుపతి**



నల్లబెల్లి డిసెంబర్ 25 సూర్య మేజర్ న్యూస్. మండలలోని రంగాపురం చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా కుసుంబ రఘుపతి మాట్లాడుతూ,ప్రేమ,క్షమ,సేవ, త్యాగం వంటి యేసుక్రీస్తు బోధనలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కుల,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు.క్రిస్మస్ పండుగ మానవాళికి ఆశ, ఆనందం,పరస్పర గౌరవం అనే సందేశాన్ని అందిస్తుందని అన్నారు.అంతకుముందు చర్చిలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో రఘుపతి పాల్గొని,ప్రజల సుఖసంతోషాలు,రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. పాస్టరు రెడ్డి మత్తయి యేసుక్రీస్తు జన్మ మహత్యాన్ని,ఆయన బోధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రంగాపురం లో నూతనంగా ఎన్నుకోబడిన సర్పంచ్ ఓరుగంటి మాధురి రాజు వార్డ్ మెంబర్ ఉప్పల ఆమని కుసుంబ విశ్వ తేజ మందల సుజాత ఎలబోయిన మల్లక్క కోడపాక పోషాలు శ్రీను రాజు గ్రామ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీస్తు జన్మదినం సందర్భంగా వృద్ధులకు దుప్పట్లు పంపిణి

**- 5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 25. బయ్యారం మండల మేజర్ గ్రామపంచాయతీలో అగస్టీన్ చర్చ్ పాస్టర్ ఆధ్వర్యంలో రైతు వేదికలో జరిగిన జీజస్ హెూమ్ పర్షియన్ మినిస్ట్రీస్ సంఘంలో క్రీస్తు జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బయ్యారం ఎస్సై తిరుపతి,5వ వార్డు సభ్యులు కత్తి రమేష్ రాజా పాల్గొని ప్రజలందరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.చలికాలం దృష్టిలో ఉంచుకొని నిరుపేదలకు కత్తి రమేష్ రాజా తండ్రి కత్తి సత్యం జ్ఞాపకార్థం కాలనిలోని నిరుపేదలకు,వృద్ధులకు క్రిస్మస్ పండుగ సందర్భంగా దుప్పట్లు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో తుడుం వీరభద్రం,హెచ్. రమేష్,సోమరపు రవి,నెమలి రఘు,కందిపాటి నాగరాజు,ప్రజా ప్రతినిధులు,అంబేద్కర్ నగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత చిన్న వయస్సుగల శ్రీజను వరించిన సర్పంచ్ పదవి

## - ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే కాదు తెలంగాణ రాష్ట్రం అంతటిలో సర్పంచులలో కెల్ల అత్యంత చిన్న వయసులో కొత్తగట్టు సర్పంచ్ సావడి శ్రీజ



ఆత్మకూరు డిసెంబరు 25, మేజర్ న్యూస్ (సూర్య): ఆత్మకూరు మండలంలోని 16 గ్రామపంచాయతీలలో సర్పంచుల లో కెల్ల అత్యంత చిన్న వయసులో సర్పంచ్ పదవి వరించిన సావడి శ్రీజకు శుభాకాంక్షలు వెలువ గణనీయంగా పెరుగుతున్నది . సావడి శ్రీజ 21 సంవత్సరాల వయసులోనే సర్పంచి పదవి చేపట్టడం అందరికీ ఆనందదాయకం . తెలంగాణ రాష్ట్రంలోనే సర్పంచులలోకెల్లా అత్యంత చిన్న వయసు గల సర్పంచ్ కొత్తగట్టు గ్రామ సర్పంచ్ సావడి శ్రీజ అయి ఉంటుంది . ఈ సంగతి తెలిసిన ప్రతివారు శుభాకాంక్షలు తో వెల్లువెత్తుతున్నారు. అత్యంత చిన్న వయసులో సావడి శ్రీజ గ్రామ సర్పంచ్ పదవి వరించడం కొందరు అద్భుతంగానూ కొందరు అదృష్టం గాను చెప్పుకుంటున్నారు . గురువారం మా సూర్య దినపత్రిక విలేఖరి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ కొత్తగట్టు సర్పంచ్ సావడి శ్రీజ గ్రామ పాలకవర్గం లో విధులు అధికారాలు నిర్వహిస్తూ పై చదువులు కూడా చదువుతాను అన్నారు. పై చదువులు చదువుతూ నా దేశానికి నా వంతు సేవ చేసి ఈ జన్మ సార్థకం చేసుకుంటానని తెలిపినారు. వివరాల్లోకి వెళితే హనుమకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలో కొత్తగట్టు గ్రామంలో సావడి శ్రీజ విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న సర్పంచ్ లో కెల్ల చిన్న వయసుకురాలైన సావడి శ్రీజ ను సర్పంచ్ పదవి వరించింది. తండ్రి ఆటో నడుపుకొని కుటుంబాన్ని పోషించేవారు తల్లి అంగన్వాడి టీచర్ గా గ్రామానికి సేవ చేస్తూ ఉంటుంది. లక్కీగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే ,వీరి గ్రామము కొత్తగట్టు సర్పంచ్ మహిళా రిజర్వేషన్ అయినందున తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సావడి శ్రీజ నామినేషన్ వేసి గ్రామ ప్రజల మన్ననలను పొంది గ్రామ ప్రజల దీవెన లతో సర్పంచ్ గా పదవి చేపట్టారు. ఐదు సంవత్సరాలకు గాను కొత్తగట్టు గ్రామ పంచాయతీ పాలకవర్గానికి అధ్యక్షత వహించి ఐదు సంవత్సరాలు గ్రామ పరిపాలన కొనసాగిస్తుంది మరొకసారి సావడి శ్రీజకు మా సూర్య దినపత్రిక నుండి హార్దిక శు భాకాంక్షలు.

# బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





బచ్చన్నపేట డిసెంబర్ 25 మేజర్ న్యూస్( సూర్య) బచ్చన్న పేట మండల కేంద్రంలోని పెంతుకోస్తు ప్రార్థన మందిరంలో దైవజనులు సత్య ప్రభు ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్టమస్ సంబరాలు జరుపుకున్నారు. షాలేము ప్రార్థన మందిరము దైవజనులు సోలోమెన్ల ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఆయా ప్రార్థన మందిరాలలో ప్రార్థనలు పిల్లల నృత్యాలు లాంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దైవజనులు సత్య ప్రభువు, సోలోమెన్ మాట్లాడుతూ లోకంలో సమస్త జీవులను రక్షించేవాడు ఏసు ప్రభువు ఆపదలో ఉన్న వారిని ఆదుకునే మహా గొప్పదేవుడు అని తెలిపారు ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు బాగా పండాలని ప్రార్థనలు చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దయాసాగర్ సిరిపాటి రాందాసు, అల్వాల రమేష్, సిద్ధులు, పైసా రాజశేఖర్ ఇరుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# పవిత్ర క్రిస్మస్ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగునింపాలి

## - దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల-రవీందర్







దంతాలపల్లి, డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): పవిత్రమైన క్రిస్మస్ పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలతో వెలుగు నింపాలని దాట్ల గ్రామ సర్పంచ్ కొమ్మినేని మంజుల - రవీందర్ అన్నారు.గురువారం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ మతమైన విశ్వశాంతినే ప్రబోధిస్తుందని,శాంతియుత సహజీవనమే క్రిస్మస్ పండుగ మనకందించే సందేశమని తెలిపారు.జీసస్ ప్రవచించిన ప్రేమ,దయ, సేవా గుణాలతో సమాజం శాంతి సౌఖ్యాలతో వెల్లివిరియాలని పేర్కొన్నారు. క్రైస్తవ ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు.కార్యక్రమంలో ఉపసర్పంచ్ మిడతపల్లి మధుకర్,వార్డు సభ్యులు బొందల ఇందిర,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టబోయిన మధు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

## - బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా

## - కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు



దేవరుప్పుల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన చిట్టబోయిన మధు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా గురువారం వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని ఓదార్చి అన్ని విధాలుగా అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని భరోసా కల్పించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య మండల నాయకులు ఈదునూరి రాజు రెడ్డి జక్కుల గంగరాజు పల్లపు రవి నీలారపు చిన్న వెంకన్న పులిగిల్ల ఎల్లయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ వాజ్పేయి గారి 101 జన్మదిన వేడుకలు

## - జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

## - పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్ గౌడ్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 25 మేజర్ న్యూస్) : జనగామ పట్టణంలో బిజెపి సీనియర్ నాయకులు భారత్ రత్న భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి గారి 101 జన్మదిన సందర్భంగా జనగామ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షుడు అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో వాజ్పేయి గారి ఫోటో కి పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దలు బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ వాజ్పేయి గారి సేవలు చెప్పలేని అని వరకు కూడా వాజ్పేయి గారి ఆశయాలను కొనసాగిస్తున్నామని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు శివరాజ్ యాదవ్ కొంతం శ్రీనివాస్ బిజెపి జిల్లా నాయకులు ఉపాధ్యక్షులు దేవరాయ ఎల్లయ్య, హరిచంద్ర గుప్త పవన్ శర్మ చంద్రయ్య డాక్టరు కల్నల్ బిక్షపతి డాక్టర్ శశిధర్ గారు పట్టణ ప్రధాన కార్యదర్శి తోకల హరీష్ శంకర్ బిజెపి సీనియర్ నాయకులు కీర్తి నర్సయ్య గారికి సన్మానం చేయడం జరిగింది. అదేవిధంగా అందరికీ స్వీట్స్ వంచి వాజ్పేయి గారి జన్మదిన శ్శుకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఏసుప్రభు బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకం

## - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట డిసెంబర్ 25: మేజర్ న్యూస్ సూర్య : ఏసు ప్రభువు(జీసస్)బోధనలు ప్రపంచ మానవాళికి మార్గదర్శకమని మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. చెన్నారావుపేట మండలం తిమ్మరాయన్ పాడ్ గ్రామంలో గురువారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఫాదర్ యాగా రెడ్డి ఆధ్వర్యంలో సెంట్ పీటర్ చర్చ్ లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని క్రిస్టియన్ సోదరులకు పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరు శాంతి, కరుణ, ప్రేమను పంచుకోవాలని సూచించారు. అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏటికూరి జయరాజు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన విందులో పాల్గొని స్థానిక ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ వార్డ్ మెంబర్ లు,కార్యకర్తలు,నాయకులతో ముచ్చటించారు .ఈ కార్యక్రమంలో , ఎటుకూరి జోసఫ్ ప్రవీణ్, మండల అధ్యక్షుడు సిద్ధిన రమేష్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మాజీ జెడ్పి బాల జోజి, మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్, నాగోతు జోజి, చిన్న జోజి, రఫెల్, ఉప సర్పంచ్ బానోతు రవి, దొంతి శ్రీనివాస్ గౌడ్, నాగోతు రజిత, ఎద్దన పెల్లి శోభ, జయరాజ్, రాధారపు ప్రతాపరెడ్డి, బొంత శ్రీను, జోరు వీరయ్య, సేవ్య, అంతయ్య, దేవ దానయ్య,మంద విజయ్, హుజూర్,వార్డ్ మెంబర్లు కార్యకర్తలు నాయకులు భారీగా పాల్గొన్నారు.





# ఉప సర్పంచ్‌కి సన్మానం

## - కప్పల రంగయ్యను సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొడకండ్ల,డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) ఇటీవల స్థానిక సంస్థల ఎలక్షన్లో ఉప సర్పంచ్ గా ఎన్నికైన నర్సింగాపురం గ్రామానికి చెందిన కప్పల రంగయ్య ను వారి నివాసంలో కలిసి దుశ్యాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలిపిన జనగాం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి లిధర్మారపు బిక్షపతి, ఏఎంసీ డైరెక్టర్ దేశగాని నాగరాజు, పాలకుర్తి దేవస్థానం డైరెక్టర్ ఐతే రాజు, కడగుట్ట తండా ఉపసర్పంచ్ వీర్య నాయక్ ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ సంపత్ ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



లింగాలఘణపూర్ డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘనపూర్ మండలంలోని సిరిపురం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా చీటకోటూరి సంపత్ ఎన్నికై ప్రమాణం చేయడం జరిగింది.ఈ సందర్భంగా గురువారం స్టేషన్ ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మారపాక వసంత్, ఎస్సీ సెల్ విభాగం మాజీ మండలాధ్యక్షుడు నలిమెల ఏలియా, సీనియర్ నాయకుడు ఆకారపు చిరంజీవి, యూత్ కాంగ్రెస్ నాయకుడు నల్ల ప్రమోద్ లు సర్పంచ్ సంపత్ ను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసారు.

# మానవత్వమే పరమార్థం..

## - యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శం
## - నెల్లుట్ల గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు
## - సర్పంచ్ నర్సింగ రామకృష్ణ



లింగాలఘణపురం డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) : స్థానిక నెల్లుట్ల చర్చి లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో గ్రామ సర్పంచ్ నర్సింగ రామకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా వారు క్రైస్తవ సోదరీసోదరులతో కలిసి కేక్ కట్ చేసి, అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందరరేగా సర్పంచ్ మాట్లాడుతూ : యేసుక్రీస్తు బోధనలు లోకానికి శాంతిని, ప్రేమను పంచుతాయని, ఆయన చూపిన కరుణా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు.మన గ్రామం అన్ని మతాల పండుగలకు వేదిక అని, కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి ఉండటం మన గ్రామ ప్రత్యేకత అని కొనియాడారు.పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంచుతాయని, అందరి సహకారంతో గ్రామాన్ని మరిన్ని రంగాల్లో అభివ ృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.అనంతరం చర్చి ఫాదర్ మరియు కమిటీ సభ్యులు సర్పంచ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల నివారణ మందు తప్పనిసరి

## - కామరెడ్డిగూడెం సర్పంచ్ చింత రమేష్ (రవి)





దేవరుప్పుల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): గొర్రెలు, మేకల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల నివారణ మందును తప్పకుండా వేయించాలని కామారెడ్డిగూడెం సర్పంచ్ చింత రమేష్ (రవి) అన్నారు. గురువారం దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో 800 గొర్రెలు, 250 మేకలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ సందరరేగా సర్పంచ్ చింత రమేష్ మాట్లాడుతూ గొర్రెలు మేకలలో ఏలిక పాములు, బద్దెపురుగులు, లివర్ ఫ్లూ మొదలగు అంతర్ పరాన్న జీవుల వల్ల అనేక అనార్థాలు సంభవించి గొర్రెలు, మేకల పెంపకందార్లు సుమారు 30 శాతం ఆదాయం కోల్పోతున్నారని అందుకే ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెల మేకలకు తాగించి రైతులు లబ్దిపొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య అధికారి డాక్టర్ శిల్ప వార్డు మెంబర్ చింత లక్ష్మయ్య చింత లక్ష్మీ శ్రీను మరాఠీ మల్లేశ్ బిళ్ళ యాదవరెడ్డి తాళ్లపెల్లి మహేశ్ కంచర్ల మల్లేష్ నర్సింహా తాటిపెల్లి ఉప్పలయ్య సోమయ్య శ్రీను మరాఠీ యాదగిరి బెజాటి సోమయ్య చిందాల యాదగిరి చిందాం చిన్న మల్లయ్య మరాఠీ కుమార్ కెమిడి సోమయ్య ఎల్లబోయిన భిక్షపతి కొమురయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



హనుమకొండ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య, విశ్వబ్రాహ్మణ పరపతి సంఘం క్యాలెండర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని క్యాంపు కార్యాలయంలో విశ్వబ్రాహ్మణ పరస్పర సహాయక సహకార పొదుపు మరియు పరపతి సంఘం లిమిటెడ్,హనుమకొండ వారు రూపొందించిన 2026 క్యాలెండర్ ను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పరపతి సంఘం స్థాపించి 8 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని, పొదుపుతో ఆర్థిక క్రమశిక్షణ పెరుగుతుందని, తదనుగుణంగా కుటుంబ అవసరాలకు ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులను కొనియాడారు. ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని సంఘ బాద్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు సిద్దోజు విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి శ్రీపాద సుధాకర్ రావు, కోశాధికారి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, డైరెక్టర్లు మాట్టెవాడ బ్రహ్మాచారి,రాగి కరుణాకర్, సిద్దోజు సూర్యప్రకాష్, శ్రీరామోజు గిరిబాబు, సభ్యులు పొనుగోటి సారంగపాణి, చిలుపూరి శ్రీధర్, రామగిరి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ చామలను కలిసిన కాంగ్రెస్ నాయకులు





తరిగొప్పుల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ సూర్య పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పరిశీలించి త్వరగా వాటిని పరిష్కరించాలని ఇటీవల గెలుపొందిన తరిగొప్పుల సర్పంచ్ అర్జుల జ్యోతి మధుసూదన్ రెడ్డి అన్నారు గురువారం రోజున భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మండల కేంద్రంలో ఉన్న పెండింగ్ పండ్లను వెంటనే పూర్తి చేసి అభివృద్ధి పరంగా జిల్లాలోనే ముందు వరసలో ఉంచాలని వారు ఎంపీ ని కోరారు దీనిపైన వారు సానుకూలంగా స్పందించారని దానికి సంబంధించిన నిధులను మంజూరు చేసేందుకు సంబంధిత మంత్రిని కలిసి తమ గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనుల గురించి చర్చించి నిధులు మంజూరు అయ్యేలాగా చూస్తానని వారు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తరిగొప్పుల గ్రామ శాఖ అధ్యక్షులు పండగ కనకయ్య బృంగి శివకుమార్ మూడవ సంపత్ కల్వరాజు రంజిత్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండల ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల రమేష్



బచ్చన్నపేట డిసెంబర్ 25మేజర్ న్యూస్ (సూర్య) మండల ప్రజలకు ప్రేమ, కరుణ, శాంతికి చిహ్నమైన క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆల్వాల రమేష్ మండల ప్రజలందరికీ చర్చి సభ్యులకు స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రముఖులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యేసుక్రీస్తు జన్మదినం మానవాళికి శాంతి సందేశాన్ని అందిస్తుందని, ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని కోరారు. క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు.

# మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిసిన నూతన సర్పంచులు



నెల్లికుదురు డిసెంబర్ 25 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని గ్రామపంచాయతీలలో ఇటీవల సర్పంచ్ బాధ్యతలు స్వీకరించినవావిలాల సర్పంచ్ గోగుల మమతప్రశాంత్,శ్రీ రాజ్యతండా సర్పంచ్ ధరావత్ విజయ, బోటిమీదితండా సర్పంచ్ జాటోతు రాంసింగ్ లు గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్సై చిర్ర రమేష్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామసమస్యలు ఏమైనా ఉన్నట్లయితే పరిష్కరిస్తామని సానుకూలంగా స్పందించారు. గ్రామంలోని ఎటువంటి సమాచారం కొరకైన సంప్రదిస్తామని అన్నట్లు తెలిపారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ చింత రమేష్ (రవి)





దేవరుప్పుల డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామంలో క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని గురువారం న్యూ అపోస్తాలీ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సర్పంచ్ చింత రమేష్ (రవి). ఈ సందర్భంగా క్రిస్టియన్ కుటుంబాలతో కలిసి టేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద పండుగ క్రిస్మస్ అని ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ సంబరాలు లక్షల కోట్ల మంది పాల్గొని పండుగ సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. తను సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మొట్టమొదటి క్రిస్మస్ పండుగ వచ్చిందని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని యేసుక్రీస్తును ప్రార్థిస్తున్నట్లు చింత రమేష్ (రవి) తెలిపారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన యాకయ్య కుటుంబానికి బీజేపీ అండ

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేసిన రొయ్యల చంటి



నెల్లికుదురు డిసెంబర్ 25 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలోమృతి చెందినహెచ్ యాకయ్య కుటుంబాన్నిభారతీయజనతాపార్టీగ్రామనాయకులు రొయ్యల చంటి గురువారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి,మనోధర్యం తెలుపుతూ వారి కుటుంబానికి50 కేజీల బియ్యాన్ని అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ అందరికీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

# కారు ఢీకొని యువకుడు మృతి



భీమదేవరపల్లి, డిసెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): ఎల్కతుర్తి మండలంలోని సిద్దిపేట-వరంగల్ జాతీయ రహదారిపై ఇంద్రనగర్ మోడల్ స్కూల్ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతిచెందాడు. స్థానికుల వివరాల ప్రకారం భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన కొమ్ముల అంజి (20) పాల వ్యాను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. అతడు ద్విచక్ర వాహనంపై ముల్కనూరు నుంచి హనుమకొండ వైపు వెళ్తుండగా, ఎదురుగా హనుమకొండ నుంచి సిద్దిపేట వైపు వస్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో తలకు తీవ్ర గాయాలు కావడంతో అంజి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజురాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని తండ్రి కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. హెల్మెట్ ధరించకపోవడం వల్లే తలకు తీవ్ర గాయాలై మృతి చెందినట్లు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గ్రామ పంచాయతీ పాలకవర్గం



భీమదేవరపల్లి, డిసెంబర్ 25(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. మండలంలోని ముత్తారం గ్రామంలో ఉన్న వైఇఎమ్ చర్చిలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య సాగాయి. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఊరడి భారతి జైపాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ మాట్ల హరికుమార్‌తో పాటు వార్డు సభ్యులు మ్యాక నరేష్, కడారి ప్రభాస్, రేణుకుంట్ల సందీప్ హాజరయ్యారు. పాస్టర్లు ఎజ్రా, మాసిలామణి వారికి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు కలిసి దైవ సేవకులను శాలువాలతో సన్మానించారు. అలాగే ఇటీవల ఎన్నికైన గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని దైవ సేవకులు ప్రత్యేకంగా సత్కరించారు. అనంతరం జరిగిన సభలో సర్పంచ్, ఉపసర్పంచ్ మాట్లాడుతూ క్రిస్మస్ ప్రపంచంలోనే అతిపెద్ద పండువగా నిలిచిందని పేర్కొంటూ గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. దయ, ప్రేమ, శాంతిని ప్రపంచానికి బోధించిన యేసుక్రీస్తు జన్మదిన వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. క్రిస్మస్ సందర్భంగా దైవ సేవకుల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు. చర్చిలన్నీ కీర్తనలతో మార్మోగగా, క్రీస్తు బోధనలు వినేందుకు క్రైస్తవ సోదర సోదరీమణులతో పాటు పలువురు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# శిల్ప కళకు నిదర్శనం గంగైకొండ



హనుమకొండ, డిసెంబర్ 25, మేజర్ న్యూస్ సూర్య, తమిళనాడు రాష్ట్రం లోని అరియలూర్ జిల్లా లోని గంగైకొండ ఆలయం శిల్ప కళకు నిదర్శనం అని కే డి సి 1993-96మిత్ర బృందం ప్రధాన కార్యదర్శి బుర్ర జ్ఞానేశ్వర్ గౌడ్ అన్నారు. ఇక్కడ బ్రహదీశ్వరుడు (శివుడు) ఉంటారని రాజేంద్ర చోళుడు- కట్టారని తెలిపారు. ఉత్తర



భారతదేశం వరకు గంగా నది వరకు విజయం సాధించినందుకు రాజేంద్ర చోళుడు ఈ నగరాన్ని లిగంగైకొండ చోళపురంగా స్థాపించాడని అన్నారు. ఇది చోళుల రాజధానిగా కూడా ఉందని ,ఈ ఆలయం యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలం అని అన్నారు .తంజావూరు బ్రహదీశ్వర ఆలయానికి సోదర ఆలయంలా భావిస్తారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు బి శేషు కుమార్, గౌరవ అధ్యక్షులు డా సంగెం శ్రీనివాస్, ఎల్ నర్సింగ రావు, భాను ప్రసాద్, వేంకటేశ్వర్లు, భద్రయ్య, నవీన్ రెడ్డి, భిక్షపతి ,వెంకట్ రెడ్డి, బాబు రావు , కుమార్, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, సతీష్ రెడ్డి ,తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

# నూతనంగా నిర్మించిన మిలీనియం చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి డిసెంబర్ 25 మేజర్ న్యూస్): జనగామ పట్టణ కేంద్రంలోని హన్మకొండ రోడ్ నూతనంగా నిర్మించిన మిలీనియం చర్చ్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు . ఈ సందర్భంగా క్రైస్తవ సోదరీసోదరులు కలిసి కేక్ కట్ చేసి, అందరూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ : యేసుక్రీస్తు బోధనలు లోకానికి శాంతిని, ప్రేమను పంచుతాయని, ఆయన చూపిన కరుణా మార్గంలో ప్రతి ఒక్కరూ పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో క్రైస్తవ కుటుంబాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.